మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
03-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 270
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, మంగళవారం, తిథి : చవితి ఉ.06.12 వరకు, నక్షత్రం: కృత్తిక, సా:06.03 వరకు, వర్జ్యం: ఉ.10.20-11.58 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.19 వరకు, రాహుకాలం: మ.03.02-04.31 వరకు

2024 ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్సీపీ సునామీ

24 నుంచి 25 ఎంపీ సీట్లు గెలిచే అవకాశం ఉందని తేల్చి చెప్పిన సర్వే

2

సత్యమేవ జయతే!

మా అందర్నీ జైల్లో పెట్టాలన్నదే సర్కారు ధ్యాస

జైలులో చంద్రబాబు దీక్ష

ప్రజలందరూ పోరాడాలి.. నేనూ మీతో వస్తా

నిజం గెలవాలనేదే మన నినాదం. ప్రజలందరూ సహకరించాలి. పోరాడాలి మీతో నేనూ వస్తాను. పోరాడతాను అందరూ సత్యమేవ జయతే అందాం. ఈసారి ప్రజలంతా బాగా ఆలోచించి ఓటు వేయాలని కోరుతున్నా

- భువనేశ్వరి

వివరాలు.. 2లో

అందర్నీ అరెస్ట్ చేసినా కార్యకర్తలు నడిపిస్తారు
నా భర్త, తండ్రి సీఎంలుగా పనిచేశారు
ఎప్పుడూ అధికార దుర్వినియోగం చేయలేదు
ప్రజల కోసం పనిచేసే చంద్రబాబును జైల్లో పెట్టారు
నవ్యాంధ్ర అభివృద్ధికి ఎన్నో కలలు కన్నారు
ప్రజలు చేసిన పోరపాటుకు ఉండేది కూడా పోయింది
ఈసారి బాగా ఆలోచించి ఓటు వేయాలని కోరుతున్నా
నా ఆయుష్షు కూడా పోసుకుని చంద్రబాబు బతకాలి
మరింతగా సేవ చేయాలి.. భువనేశ్వరి ఉద్వేగ ప్రసంగం

వారి కలలను నెరవేర్చేందుకు కషి చేద్దాం

గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ప్రధాని మోడీ నివాళులు

న్యూఢిల్లీ,అక్టోబర్ 2 (మనం న్యూస్): బాపు బోధనలు ప్రతి ఒక్కరి మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే ఉన్నాయి.. ఆయన కలలను నెరవేర్చేందుకు మనం ఎల్లప్పుడూ కషి చేద్దాం.. అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని ..మిగతా 5లో

బీజేపీ బిగ్ స్కెచ్

గెలుపే లక్ష్యంగా ఆపరేషన్ తెలంగాణ

పుసుపుబోర్డు, గిరిజన వర్సిటీ ప్రకటనతో జోష్
నేడు నిజామాబాద్‌లో మోదీ.. ఇందూరు ప్రజాగర్జన
త్వరలో కరీంనగర్, నిర్మల్‌లో సభలకు ప్రణాళిక
6న తెలంగాణకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా
10న రాష్ట్రానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా
కేంద్ర మంత్రులు, జాతీయ నేతల పర్యటనలకు ప్లాన్
మోదీ పథకాలను ప్రజలకు చెప్పేలా తీసుకెళ్లేలా ఏర్పాట్లు
బీఆర్ఎస్ సర్కారుపై విమర్శల దాడి పెంచే యోచన

న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్): తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యాచరణకు బీజేపీ శ్రీకారం చుట్టింది. నిన్న ప్రధాని పాలమూరు సభతో పార్టీ కేడర్‌లో జోష్ పెరిగింది. మహబూబ్ నగర్‌కు వచ్చిన ప్రధాన మంత్రి పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీని ప్రకటించడం బాగా కలిసి వస్తుందని కమలనాథులు భావిస్తున్నారు. పీఎం ప్రకటన నిజామాబాద్, ములుగు జిల్లాల్లో జోష్ నింపింది. సోమవారం ఉదయం నుంచి ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. నిజామాబాద్‌లో ..మిగతా 5లో

స్వర్ణ దేవాలయంలో రాహుల్ సేవ

భక్తులకు ప్రసాదాన్ని అందించే గిన్నెలను కడిగిన రాహుల్ గాంధీ

అమృత్సర్, అక్టోబర్ 2 : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పంజాబ్ అమృత్సర్లోని స్వర్ణదేవాలయాన్ని సోమవారం సందర్శించారు. సిక్కుల సంప్రదాయాల ప్రకారం తలకు బ్లూ స్కార్ఫ్ ధరించి.. స్వచ్ఛంద సేవలో పాల్గొన్నారు. ఇతర భక్తులతో కలిసి స్వర్ణ దేవాయలం ప్రాంగణంలో పాత్రలు శుభ్రం చేశారు. అనంతరం భజన బృందం సభ్యులతోపాటు కూర్చొని గుర్బానీ కీర్తనలు విన్నారు. ప్రత్యేక విమానంలో ..మిగతా 5లో

దొంగ కేసుల నుంచి చట్టాలే కాపాడాలి

పిచ్చోడి నిర్ణయాలు ఇలానే ఉంటాయి
నన్ను, నా భార్య, తల్లిని కూడా జైలుకు పంపిస్తామని మంత్రుల ప్రకటనలు
ఢిల్లీ సత్యమేవ జయతే దీక్షలో లోకేశ్
సంఘీభావం తెలిపిన ఎంపీలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు, మేధావులు

న్యూఢిల్లీ/అమరావతి, అక్టోబర్ 2 (మనం న్యూస్): దొంగ కేసుల నుంచి మమ్మల్ని న్యాయం, చట్టాలే కాపాడాలి. గత 24 రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూసిన తర్వాత నేను జగన్ పేరును మార్చాను. సైకో జగన్ కాదు... పిచ్చి జగన్'' అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. సోమవారం సత్యమేవ జయతే దీక్షను ఆయన దేశ రాజధాని ఢిల్లీలో చేశారు. పార్టీ పిలుపు మేరకు లోధి రోడ్డులోని ఎంపీ కనమేడల రవీంద్రకుమార్ నివాసంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ దీక్ష కొనసాగింది. ముందుగా మహాత్మాగాంధీ, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి లోకేశ్ దీక్షను ప్రారంభించారు. అనంతరం లోకేశ్ విలేకరులతో మాట్లాడారు. మహాత్మా గాంధీ, మండేలా వంటి ఎంతో మంది మహనీయులు తాము నమ్ముకున్న సిద్ధాంతం కోసం పాటాటం ..మిగతా 2లో

నేను సీఎం కావడం ముఖ్యం కాదు

జనసేన-టీడీపీ కలిసి పోటీచేసి గెలవడమే లక్ష్యం
ఫలితాలొచ్చాక అధికారంపై మాట్లాడదాం
సీఎం పదవిపై పంతాలకు పోవద్దు
జగన్ను మళ్లీ గెలిపిస్తే డ్రాకులాలా రక్తం తాగేస్తాడు: పవన్ కల్యాణ్

వివరాలు.. 2లో

అటవీ శాఖ క్లియరెన్స్ ఇస్తేనే..

2 గంటల తరువాత చిన్న పిల్లలకు నడక దారిలో అనుమతి
క్యూ లైన్లు పరిశీలించిన టీటీడీ చైర్మన్

2

మహా విషాదం..

నాందేడ్ ఆస్పత్రిలో ఒకేరోజు 12మంది శిశువులు సహా 24 మంది మృతి
పాలకుల నిర్లక్ష్యంతోనే థానేలో చిన్నారుల మృత్యువాత
బాలల హక్కుల సంక్షేమ సంఘం
ఈ మరణాలు దురదృష్టకరం సీఎం ఏక్ నాథ్ షిండే
మళ్లీ అదే అజాగ్రత్త..! కఠిన చర్యలు తీసుకోండి సుప్రియా సూలే

వివరాలు.. 5లో

దోపిడీ చేసి జైలుకెళ్లి దీక్షలా

ప్రజల కోసం ఏదైనా చేశారంటే అర్థం చేసుకోవచ్చు
కోర్టు నిజాలు నమ్మి రిమాండ్‌కు పంపితే నిరాహార దీక్షం చేయమేంటి?
టిడిపి నేతల తీరుపై మండిపడ్డ సజ్జల

అమరావతి, అక్టోబర్ 2 (మనం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చిగా దోపిడీ చేసి జైలుకు వెళ్లారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. బలమైన సాక్ష్యాలు ఉండడంతో కోర్టు నమ్మి రిమాండ్ విధించిందని, నిస్సిగ్గుగా గాంధీ జయంతి రోజున బాబు నిరాహార దీక్ష చేస్తానంటున్నారని, మండిపడ్డారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల కోసం ఏదైనా చేశారంటే అర్థం చేసుకోవచ్చని, కోర్టు నిజాలు నమ్మి రిమాండ్‌కు పంపితే నిరాహార దీక్షం చేయమేంటని సజ్జల ప్రశ్నించారు. ఎపిలో ఏం ..మిగతా 2లో

గ్రామాల అభివృద్ధిలో పూర్తి నిర్లక్ష్యం

బీజేపీ అధికారంలోకి వచ్చాక సంపూర్ణ మద్య నిషేధం
బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

విజయవాడ, అక్టోబర్ 2 (మనం న్యూస్): గ్రామాలపట్ల మన రాష్ట్రంలో చిన్నచూపు చూస్తున్నారని... గ్రామాభివృద్ధి లేదని.. రోడ్లు, మౌళిక వసతులు లేవని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నాణ్యత లేని మద్యాన్ని అమ్ముతూ డబ్బు దండుకొనేందుకు జేబులు నింపుకొనే ఆలోచన ఏపీ చూస్తున్నామన్నారు. బీజేపీ గాంధీ ఆలోచనలను కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారం లోకి వస్తే సంపూర్ణ మద్యపాన ..మిగతా 2లో

మంచిమాట

ఆలోచించి తీసుకున్న నిర్ణయం, కష్టపడి తెచ్చుకున్న అవకాశం, ఓటమి తర్వాత వచ్చే అనుభవం, గొప్ప వ్యక్తిత్వం వల్ల వచ్చే అభిమానం ఎప్పటికీ వృథా కావు.!

శుభోదయం

ప్రతి మహిళకు గౌరవం దక్కాలి

బండారు వ్యాఖ్యలపై మంత్రి రోజా రియాక్షన్
మహిళలను అవమానించడం నేరం
బండారు వ్యాఖ్యలను బట్టి పెంపకం ఎలాంటిదో అర్థమవుతోంది

2

గాడ్సే కంటే ఘోరమైన వ్యక్తి బాబు
సన్యాసీ, సన్యాసీ కలిస్తే బూడిద రాలుతుంది
మంత్రి ఆర్కే రోజా ధ్వజం

సత్యమేవ జయతే!

రాజమహేంద్రవరం, అక్టోబర్ 2 (మనం న్యూస్): చంద్రబాబు ప్రజల కోసం మరింత సేవ చేయాలి. ఈ రాష్ట్రాన్ని, ప్రజల భవిష్యత్తును కాపాడాలి. ఆయన ప్రజల కోసం తపించే నాయకుడు. ఆయన మీద ప్రజలకున్న నమ్మకం చూశాక నా ఆయుష్షు కూడా పోసుకుని ఆయన బతకాలని కోరుకుంటున్నాను అని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. స్కిల్ డెవల్పమెంట్ వ్యవహారంలో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించడాన్ని నిరసిస్తూ, రాష్ట్రంలో అరాచక పాలన పోవాలని కోరుతూ గాంధీ జయంతి సందర్భంగా సోమవారం రాజమహేంద్రవరంలో ఆమె సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేశారు. దీక్ష విరమణ తర్వాత ఉద్విగ్నభరితంగా భువనేశ్వరి ప్రసంగించారు. మా అందరినీ ఎలా లోపల వేయాలన్నదే వైసీపీ ప్రభుత్వం ధ్యాస. ఇవాళ మీ అందరి ప్రేమ, అభిమానం, చంద్రబాబు మీద మీకున్న నమ్మకం చూశాక సంతోషంగా ఉంది. మమ్మల్నందరినీ అరెస్టు చేసి జైలుకు పంపినా.. మా బిడ్డలైన టీడీపీ కార్యకర్తలు పార్టీని ముందుకు తీసుకెళతారు. ఈ దీక్షలో నేను పాల్గొన్నది చంద్రబాబు కోసం, మా కుటుంబం కోసం కాదు. మీకోసం, ప్రజల కోసం. జరిగే అన్యాయం గురించి చెప్పడానికి దీక్షలో పాల్గొన్నా. ఈ రోజు అక్టోబరు 2 గాంధీ జయంతి. ఆ మహనీయుడు బ్రిటిషర్లతో పోరాడి మనకు స్వాతంత్ర్యం తీసుకొచ్చారు. అటువంటి మహనీయుడికి కూడా కష్టాలు తప్పలేదు. ఆయన చాలా సార్లు జైలుకు వెళ్లారు, అయినా పట్టు విడువలేదు. ఇటువంటి సమావేశంలో ప్రసంగించడం నాకెప్పుడూ అలవాటు లేదు. మీరే నా ధైర్యం. మీరంతా సపోర్టుగా ఉన్నారు. సత్యమేవ జయతే.. అహింస అనేది నమ్ముతాను. అది నమ్మే ఈ దీక్షలో కూర్చుకున్నాను అన్నారు.

ప్రజల కోసమే టీడీపీ.. నందమూరి తారక రామారావు గురించి మీ అందరికీ తెలుసు. ఆయన బాటలో నడుస్తున్నాం. ఆయన ప్రజల కోసం టీడీపీని స్థాపించారు. ఆయన సిద్ధాంతాలతోనే మా కుటుంబం నడుచుకుంటోంది. పార్టీని కూడా ముందుకు తీసుకెళ్తోంది. ఏనాడూ మా కుటుంబంపైన అవినీతి కేసు కానీ, ఇతర ఏ కేసు కానీ లేదు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజలు అంటూ ఉండేవారు. మేం ఎప్పుడూ ఆయన్ను ఆపలేదు. కానీ ఒకటే బాధ... ప్రజల కోసం పనిచేసే నేతను జైల్లో పెట్టారు. చంద్రబాబు ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకెళ్లారు. ఆయన ఎప్పుడూ ప్రజల కోసమే ఆలోచించారు. 25 సంవత్సరాల క్రితమే ఐటీ గురించి ఆలోచించి అభివృద్ధి చేశారు. ఇవాళ హైదరాబాద్ను సైబరాబాద్గా పిలుస్తారు. దాని వెనుక చంద్రబాబు హార్డ్వర్కు ఉంది'' అన్నారు.

మీ అందరికీ కృతజ్ఞతలు.. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు ఐటీ రంగంలోని నిపుణులు, ప్రజలు దీక్షలు, ర్యాలీలు చేశారు. అది నేను మర్చిపోలేను. చంద్రబాబు ఇచ్చిన వెలుగుతోనే చాలా కుటుంబాలు సవ్యంగా నడుస్తున్నాయి. నేడు మహిళా శక్తిని చూస్తే గర్వం గా ఉంది. మీరు చేసే ఈ పోరాటాన్ని, మీ సపోర్టును చంద్రబాబు ఇక్కడ నేరుగా చూసి ఉంటే చాలా సంతోషించేవారు. చంద్రబాబు కోసం మీరు పోరాడుతున్నారంటే ఆయన మీద మీకున్న నమ్మకమని స్పష్టమవుతోంది. నిరసన తెలుపుతుంటే మహిళలని కూడా చూడకుండా పోలీసులు లాగి తీసుకెళ్లి వ్యాన్లో నిర్బంధించి స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబుకు మంచి జరగాలని దీక్షలు చేస్తున్నారు. మీ అందరికీ కృతజ్ఞతలు. చంద్రబాబును జైలులో పెట్టారనే బాధలో 105మంది ప్రాణాలు త్యాగం చేశారు. నేను తప్పకుండా వాళ్ల కుటుంబాలను పలకరిస్తాను. వాళ్లకు అండగా ఉంటాను'' అన్నారు.

గాంధీ విగ్రహానికి నివాళి అర్పించి..

రాజమహేంద్రవరంలో మొదట కంబాలచెరువు, దేవీచౌక్ మధ్యలో పండ్ల సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహానికి భువనేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి రాజా థియేటర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరానికి చేరుకున్నారు. వేదికపై గాంధీ, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతర రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన తెలుగు మహిళలతో కలసి ఆమె దీక్ష చేపట్టారు. ఈ దీక్షా సభకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు. భువనేశ్వరికి సంఘీభావం తెలపడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీ గుండా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 19 నియోజకవర్గాల వారీగా మహిళలు వచ్చి మద్దతు తెలిపారు. వారందరికీ ఆమె రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. జనసేన, సీపీఐ నేతలు కూడా పార్టీ జెండాలతో వచ్చి సంఘీభావం తెలిపారు. హిందు, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు ప్రార్థనలు చేశారు. 5 గంటల తర్వాత భువనేశ్వరికి చిన్నారులు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఎన్టీఆర్ నీతి, నిజాయతీపరుడు. అదే బాటలో మేం నడుస్తున్నాం. నా తండ్రి, నా భర్త ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని డబ్బు సంపాదించాలని ఏనాడూ అనుకోలేదు. కష్టపడాలని చంద్రబాబు చెప్పేవారు. హెరిటేజ్ ద్వారా వ్యాపారం చేసుకుని బతుకుతున్నాం. ప్రజల సొమ్ముపై మాకు ఆశలేదు.

నవ్యాంధ్ర అభివృద్ధికి చంద్రబాబు ఎన్నో కలలు కన్నారు. ఆయన కేవలం మూడు, నాలుగు గంటలు మాత్రమే నిద్రపోయేవారు. ఏమి లేని పరిస్థితిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే కొన్నేళ్ల సమయం పడుతుంది. అప్పుడే అభివృద్ధి జరిగేది. పిల్లలకు భవిష్యత్ కూడా ఉండేది. కానీ ప్రజలు చేసిన పొరపాటుకు ఇవాళ ఉండేది కూడా పోయింది.

చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. మేం నలుగురం నాలుగు దిక్కులుగా అయిపోయాం. నేను, బ్రాహ్మణి రాజమహేంద్రవరంలో ఉండిపోయాం. లోకేశ్ ఏమో ఢిల్లీలో ఉండిపోయాడు. మా కుటుంబానికి ఈ పరిస్థితి వస్తుందని నేనేప్పుడూ అనుకోలేదు.

ఆలోచించి ఓటు వేయండి

రాష్ట్ర విభజన తర్వాత సీఎంగా చంద్రబాబు బాధ్యతలు తీసుకున్నప్పుడు అమరావతి, పోలవరం గురించే ఆలోచించేవారు. సైబరాబాద్ను దాటి అమరావతి ముందుకు వెళ్లాలని ఆయన ఎప్పుడూ కలలు కనేవారు. ఆ కలల సాకారం కోసం చాలా కష్టపడ్డారు. 14 సంవత్సరాలు సీఎంగా పనిచేశారు కానీ నవ్యాంధ్ర కోసం ఆయన పడ్డ కష్టం గతంలో నేనెప్పుడూ చూడలేదు. ఏమి లేని పరిస్థితిలో ఒక రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే ఐదు, పది సంవత్సరాలైనా సమయం ఇవ్వాలి. ప్రజలు చేసిన పొరపాటుకు ఇవాళ ఉండేది కూడా పోయింది'' అని భువనేశ్వరి అన్నారు. ప్రజలంతా మళ్లీ ఆలోచించి సరిగ్గా ఓటు వేయాలని కోరుకుంటున్నానని అన్నారు.

భువనేశ్వరికి మద్దతుగా గొంతెత్తిన మహిళా లోకం

సత్యమేవ జయతే పేరుతో రాజమహేంద్రవరంలో జరిగిన దీక్షలో భువనేశ్వరికి మద్దతుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ, సీపీఐ మహిళా నేతలు పాల్గొన్నారు. వారంతా దీక్షకు మద్దతుగా గొంతెత్తారు.

జైలులో చంద్రబాబు దీక్ష

- తప్పుడు కేసు, అక్రమ అరెస్టుపై నిరసన
- ఉదయం10 నుంచి 5 వరకు నిరాహారం
- అధికారులు అందించిన భోజనం నిరాకరణ
- ధ్రువీకరించిన జైలు సూపరింటెండెంట్

రాజమహేంద్రవరం : వైసీపీ ప్రభుత్వం తనపై పెట్టిన అక్రమ కేసుకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు గాంధీ జయంతి సందర్భంగా సోమవారం నిరాహారదీక్ష చేశారు. సత్యమేవ జయతే పేరుతో రామమండ్రి సెంట్రల్ జైలులోని స్నేహ బ్యారక్లో ఆయన దీక్షకు కూర్చున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ దీక్ష కొనసాగింది. ఈ విషయాన్ని జైలు సూపరింటెండెంట్ రాహుల్ ధ్రువీకరించారు. చంద్రబాబు దీక్షా సమయంలో భోజనం తీసుకోలేరు. అధికారులు భోజనం అందించే ప్రయత్నం చేసినా ఆయన నిరాకరించారు. సాయంత్రం దీక్ష విరమించిన తర్వాతే భోజనం చేశారు.

దోపిడీ చేసి జైలుకెళ్లి దీక్షలా

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందో ప్రజలు గమనించాలని సూచించారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి నిశబ్ద విప్లవాన్ని తీసుకొచ్చారని ప్రశంసించారు. కారల్ మార్క్స్, మహాత్మ గాంధీ స్ఫూర్తితో సిఎం జగన్ ముందుకు వెళ్తున్నారని రామకృష్ణారెడ్డి తెలిపారు. మార్క్స్, గాంధీ సిద్ధాంతాలు చదివి సిఎం జగన్ పాలన చేస్తున్నారని అదే స్ఫూర్తితో సిఎం జగన్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. సిఎం జగన్ ఆంధ్రప్రదేశ్ లో కింది స్థాయి నుంచి మార్పులు తీసుకుని వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దానిలో భాగంగా రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నామని తెలిపారు. ఫలితాలు ఎలా ఉన్నాయో అందరికీ అర్థం అవుతున్నాయని తెలిపారు. ఆరోగ్య సురక్షా క్యాంపైన్ ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్ తయారు అవుతోందని ఆయన అన్నారు. టిడిపి చేపట్టిన 'సత్యమేవా జయతే'దీక్షపై ఆయన మండిపడ్డారు. చంద్రబాబు దోపిడీ చేసి జైలుకు వెళ్లారని బలమైన సాక్ష్యాలు ఉన్నాయని కోర్టు నమ్మి రిమాండ్ విధించిందని తెలిపారు. అయితే దోపిడీ చేసి జైలుకు వెళ్లి దీక్షలు చేయడం ఏంటని ప్రశ్నించారు.

గ్రామాల అభివృద్ధిలో పూర్తి నిర్లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

నిషేధం అంశం మ్యానిఫెస్టోలో పెట్టడంపై చర్చించుకొని ప్రకటిస్తామన్నారు. గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారి చిత్రపటాలకు దగ్గుబాటి పురందేశ్వరి, సోమువీర్రాజు పుష్పాంజలి ఘటించారు. అనంతరం పురందేశ్వరి మాట్లాడుతూ.. ఇద్దరు మహాత్ములు ఈరోజు జన్మించారని.. మహాత్ముని ఆశాయాలు కొనసాగించినప్పుడే వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ రోజన జాతీయవాదం అనే పదానికి అర్థం లేకుండా ఉందన్నారు. ప్రాంతీయ వాదంతో జాతీయ భావన లేకుండా పోతోందని పలువురు భావిస్తున్నారని తెలిపారు. అసహనం ద్వారా హింస పెరిగిపోతుందన్నారు. దేశవ్యాప్తంగా అని చెప్పను కానీ మన రాష్ట్రంలో అసహనంతో ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని తెలిపారు.నరేంద్ర మోదీ పుట్టిన రోజు నుంచి గాంధీ జయంతి వరకు సేవ చేయాలని బీజేపీ పిలుపునిచ్చిందని ఏపీ బీజేపీ చీఫ్ పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి గట్టి సంకల్పంతో అంచలంచలుగా ఎదిగారన్నారు. రైలు ప్రమాదానికి గురైతే లాల్ బహదుర్ శాస్త్రి రాజీనామా చేశారని.. ఈనాడు అలాంటి మంత్రులను చూడగలమా అని అన్నారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో రైతులకు పెద్దపీట వేసిన వ్యక్తి లాల్ బహదూర్ శాస్త్రి అని చెప్పుకొచ్చారు. ఆయన లాగే బీజేపీ వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు చేసిందన్నారు. రైతు తన ఉత్పత్తులను ఎక్కడైనా అమ్ముకొనేందుకు చట్టం చేసిందని పురందేశ్వరి చెప్పుకొచ్చారు. సోము వీర్రాజు మాట్లాడుతూ.. గాంధీ మహాత్ముని ఆశయం ప్రకారం బీజేపీ నడుస్తోందన్నారు. ఆయన ఆశయాల ప్రకారం ఖాదీని మనం ప్రోత్సహించాలని తెలిపారు. బ్రాందీమీద ఆధారపడి రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రోజు కోటిమంది త్రాగుతున్నార న్నారు. చీప్ లిక్కర్ తయారీకి పాతిక రూపాయలు ఖర్చు అవుతుంది. రేటు తగ్గించి అమ్ముతామని తాను అంటే ట్రోల్ చేశారన్నారు. గుజరాత్ బీజేపీలో సంపూర్ణ మద్యపాన నిషేధం పెట్టారని పేర్కొన్నారు.

మాజీ మంత్రి బండారు సత్యనారాయణ అరెస్టు

అనకాపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి, మంత్రి ఆర్కే రోజాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణను పోలీసులు అరెస్ట్ చేశారు. వెన్నెలపాలంలో బండారు స్వగృహంలో బండారును అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. బండారు వ్యాఖ్యలపై గుంటూరు జిల్లా ఆరండల్ పేట్, నగర పాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. సీఎం జగ్న అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఒక కేసు, మంత్రి ఆర్కే రోజాపై వ్యాఖ్యలు చేసినందుకు మరో కేసు నమోదు చేశారు పోలీసులు. 400/2023, 41 (ఎ), 41(ఎ),153, 294, 504, 505 సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది. బండారుకు నోటీసులు ఇచ్చి అరెస్టు చేసేందుకు పోలీసులు గుంటూరు నుండి రాగా, చాలా సేపు నోటీసులు తీసుకోకుండా తలుపు గడియ పెట్టుకున్నారు బండారు. ఎట్టకేలకు తలుపులు బ్రేక్ చేసి బండారును అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. అదుపులోకి తీసుకున్న బండారును గుంటూరు తీసుకెళుతున్నారు పోలీసులు.

దొంగ కేసుల నుంచి చట్టాలే కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసినందు వల్ల ఆనాటి పాలకులు జైలుకు పంపించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసిన చంద్రబాబును దొంగ కేసులు పెట్టి జైలుకు పంపించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచీ ఆయన్ను జైలుకు పంపించాలన్న లక్ష్యంతో పనిచేసింది. అందులో భాగంగానే ఎటువంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవల్పమెంట్ కార్పొరేషన్ను తీసుకొచ్చి దొంగ కేసు పెట్టి 24 రోజులుగా జ్యుడీషియల్ రిమాండ్లో ఉంచారు. ఆయనకు బెయిల్ వస్తుందని భావించి పీటీ వారెంట్ సిద్ధంగా పెట్టుకొని మరొక దొంగ కేసులో ఇరికించాలన్నది పిచ్చి జగన్ ఆలోచన. ఇలా మూడు కేసులు రెడీ చేశారు. నన్ను, నా భార్యను, అవసరమైతే నా తల్లి భువనేశ్వరిని జైలుకు పంపిస్తామని రాష్ట్ర మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. మోత మోగించండి కార్యక్రమంలో విజిల్ వేయడం, గంట కొట్టం తప్పా? వారిపై కేసులు నమోదు చేయడం ఏమిటి? పిచ్చోడు చేసే నిర్ణయాలు ఇలానే ఉంటాయి. నేను కూడా ఢిల్లీలో మోత మోగించా. నాపై కూడా కేసు పెడతారా? చంద్రబాబు క్వాష్ పిటిషన్ సుప్రీం కోర్టు నిర్ణయం బట్టి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుంది అని వివరించారు.

నినాదాలతో దద్దరిల్లిన దీక్షా శిబిరం

దీక్ష చేపట్టిన లోకేశ్కు మద్దతుగా టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, రామ్మోహన్ నాయుడు, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్రావు, కొంద్రు మురళి, చింతమనేని ప్రభాకర్, టీడీపీ ముఖ్య నేతలు దామచర్ల సత్య, ముళ్లపూడి బాపిరాజు, దూండీ రాకేశ్, భూమా జగత్ విఖ్యాత రెడ్డి, కురుబ సునీత, బ్రహ్మం చౌదరి, మన్నే శివనాగమల్లేశ్వరరావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. వైసీసీ ఎంపీ రఘురామకృష్ణరాజు, పామర్రు మాజీ ఎమ్మెల్యే డీవై దాస్, ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కే శ్రీనివ్సారెడ్డి, ఏపీ మేధావుల సంఘం నాయకుడు చలసాని ప్రసాద్, ఢిల్లీ వర్శిటీ విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు, ఢిల్లీలోని పలు ప్రాంతాలలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, టీడీపీ అభిమానులు సంఘీభావం తెలిపారు. సత్యమేవ జయతే, సేవ్ డెమొక్రసీ-సేవ్ ఆంధ్ర ప్రదేశ్, సైకో పోవాలి-సైకిల్ రావాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. సాయంత్రం 5 గంటలకు కావ్య అనే 6 ఏళ్ల చిన్నారి లోకేశ్కు నిమ్మ రసం తాగించి దీక్ష విరమింప జేశారు.

ప్రతి మహిళకు గౌరవం దక్కాలి

తిరుపతి, అక్టోబర్ 2 (మనం న్యూస్): టీటీడీ మాజీ మంత్రి బండారు సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి రోజా స్పందించారు. మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన ఓ వ్యక్తి మహిళా మంత్రిపై చేసిన వ్యాఖ్యలు దారుణమని అన్నారు. బండారు వ్యాఖ్యలు వింటే అతని తల్లిదండ్రుల పెంపకం ఎలాంటిదో అర్థమవుతోందని పేర్కొన్నారు. మహిళలు స్వతంత్ర్యంగా బతికేలా ఉండాలని, వారిని అవమానించడం నేరమని మండిపడ్డారు. స్థాయిని బట్టి కాకుండా ప్రతి మహిళకు గౌరవం దక్కాలని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్లపై మంత్రి రోజా ఫైర్ అయ్యారు. ప్రజాసొమ్ము దోచుకున్న వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. బాబు గాడ్సేకంటే ఘోరమైన వ్యక్తి అని మండిపడ్డారు. చంద్రబాబు జీవితమే హింసా మార్గమని, జైల్లో ఆయన దీక్ష చేయడమంటే గాంధీజీను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొడ్డు కన్నా హీనం, గాడ్సే కంటే ఘోరం అని చంద్రబాబును ఉద్దేశించి గతంలో ఎన్టీఆర్ అన్నారని రోజా గుర్తు చేశారు. చంద్రద్రబాబు నిరాహార దీక్షను ఖండిస్తున్నామన్నారు. టీడీపీ నాయకుల దొంగ నిరాహార దీక్షలను ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిస్తున్నట్లు చెప్పారు. కోటి సభ్యత్వం అంటున్న టీడీపీకి కంచాలు మోగించడానికి జనాలు ముందుకు రాలేదని విమర్శించారు. 15 సీట్లలో పోటీ చేసేందుకు కూడా జనసేనకు అభ్యర్థులు లేరని దుయ్యబట్టారు. పొత్తు పెట్టుకోకుండా పోటీ చేయలేని పార్టీ టీడీపీదని మండిపడ్డారు. సన్యాసీ, సన్యాసీ కలిస్తే బుడిద రాలుతుందని ఎద్దేవా చేశారు.

తిరుపతిలోని శిల్పారామంలో స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల ట్రిబ్యూట్ వాల్కు అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి ఆర్కే రోజా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట రమణ రెడ్డి, జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ..'దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ జయంతి రోజు ట్రిబ్యుట్ వాల్కు శంకుస్థాపన చేస్తున్నాం. దేశం మొత్తం మీద 75 చోట్ల నిర్మాణం చేయాలని ప్రధాని చక్ర విజన్ ఫౌండేషన్ కోరారు. ఏపీలో మూడు చోట్ల ట్రిబ్యూట్ వాల్ నిర్మాణం చేస్తున్నాం. మహనీయుల గొప్పతనం గురించి స్మరించుకునేలా ఈ నిర్మాణం జరగబోతుంది. ప్రతి జిల్లాలో యువత, విద్యార్థులు సందర్శించాలి. దేశానికి పవర్ ఫుల్ శక్తి యువత. వీళ్ళు తలచుకుంటే ఏదైనా సాధిస్తారు. 2024 జగనన్న వన్స్ మోర్ అని ప్రజలు అంటున్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చారు' అని రోజా పేర్కొన్నారు.

అటవీ శాఖ క్లియరెన్స్ ఇస్తేనే..

తిరుమల, అక్టోబర్ 2, మనం న్యూస్: అలిపిరి నుండి తిరుమలకు నడచి వచ్చే మార్గంలో వన్య మృగాల నుండి ఎలాంటి ముప్పు లేదని అటవీ శాఖ అధికారులు ధృవీకరిస్తేనే 12 ఏళ్ళ లోపు పిల్లల విషయంలో ఆంక్షలు సడలిస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. భక్తుల భద్రతే తమకు ముఖ్యమని ఆయన చెప్పారు. తిరుమలలో భక్తుల రద్దీ నేపథ్యంలో సోమవారం చైర్మన్ క్యూ లైన్లను పరిశీలించారు. భక్తులకు ఆహారం, తాగునీరు, కాఫీ, టీ, మజ్జిగ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బంది కలగకుండా మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. గోగర్భం సర్కిల్ నుండి కృష్ణతేజ సర్కిల్ వరకు క్యూ లైన్లను పరిశీలించారు. అనంతరం చైర్మన్ కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడారు. పెరటాశి మాసం, సెలవుల కారణంగా గత నాలుగు రోజులుగా తిరుమలలో భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందన్నారు. క్యూ లైన్లు 4 నుండి 5 కిలో మీటర్ల దూరం వెళ్లాయని, ఇలాంటి భక్తులకు త్వరిత గతిన స్వామి వారి దర్శనం చేయించాలనే సంకల్పంతో వివిపి బ్రేక్, సుపథం, స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీ కూడా రద్దు చేసినట్లు చైర్మన్ చెప్పారు. క్యూ లైన్లలో ఉండే భక్తులు ఎక్కడా అసహనానికి లోను కాకుండా అవసరమైన తగిన వసతులు కల్పించామని చెప్పారు. అక్టోబరు 15నుండి జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారనే అంచనాతో అవసరమైన ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకుంటుంటున్నామని తెలిపారు. అధికారుల పనితీరు బ్రహ్మాండం విపరీత మైన భక్తుల రద్దీ ఉండటంతో ఈవో, జేఈవో, సివిఎస్వో, ఆరోగ్యం ఇతర అధికారులందరూ ప్రతి క్షణం అప్రమత్తంగా ఉంటూ క్యూలైన్లు పరిశీలిస్తూ బ్రహ్మాండంగా పని చేస్తున్నారని చైర్మన్ చెప్పారు. తిరుమలకు భక్తులు పోటెత్తడంతో వీరు ప్రత్యక్షంగా ఏర్పాట్లు పరిశీలిస్తూ భక్తులకు చిన్న ఇబ్బంది కూడా కలక్కుండా పని చేస్తున్నారని చైర్మన్ అభినందించారు. జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఆరోగ్యాధికారి డాక్టర్ శ్రీదేవి, డిఎఫ్వో శ్రీనివాసులు,విజివో లు బాలిరెడ్డి, గిరిధర్,డి ఎస్పీ భాస్కర్ రెడ్డి,డిప్యూటీ ఈవో రాజేంద్ర, సిఐలు జగన్మోహన్ రెడ్డి,చంద్రశేఖర్ తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు.

2024 ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్సీపీ సునామీ

అమరావతి, అక్టోబర్ 2 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ లోక్సభ ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్సీపీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని తాజా టైమ్స్ నౌ సర్వేలో తేలింది. వైఎస్సార్సీపీ ఈసారి 24 నుంచి 25 లోక్సభ స్థానాల్లో విజయభేరి మోగిస్తుందని స్పష్టం చేసింది. టైమ్స్ నౌ నిర్వహించిన ఈ సర్వేలో వైఎస్సార్సీపీ విజయం ఏకపక్షమని తెలిపింది. ఓట్ల శాతంలో స్వల్ప తేడా ఉంది కానీ ఫలితంలో ఏమాత్రం తేడా లేదని తేల్చి చెప్పింది. టీడీపీ 0-1 ఎంపీ స్థానమే గెలిచే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాలకు ప్రజల్లో నానాటికీ పెరుగుతున్న ప్రజాదరణకు ఇదే నిదర్శనమని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. నిరుపేదలకు నిరంతరాయంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు, జనాభాలో దాదాపు 90 శాతం మందికి నేరుగా అందుతున్న నగదు సాయం, అవినీతికి ఆస్కారం లేకుండా చేస్తున్న పారదర్శక పాలన వైఎస్సార్సీపీకి జనాదరణను పెంచాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లోనూ వైఎస్సార్సీపీ విజయం సాధించడం అసాధ్యం కాదని ఆ పార్టీ మొదటి నుంచి చెబుతూనే ఉంది.

తెలంగాణలో బీఆర్ఎర్దే హవా

ఇదిలా ఉంచితే తెలంగాణ లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9 నుంచి 11 సీట్లు గెలిచే అవకాశం ఉందని టైమ్స్ నౌ సర్వే చెప్పగా, బీజేపీ 2 నుంచి మూడు సీట్లలో విజయం సాధించే అవకాశం ఉందని పేర్కొంది. ఇక కాంగ్రెస్ 3 నుంచి 4 సీట్లు గెలిచే అవకాశం ఉందని, ఇతరులు కూడా ఒక సీట్లో విజయం సాధించే అవకాశం ఉందని సర్వే స్పష్టం చేసింది. గత నెల్లో(సెప్టెంబర్లో) నిర్వహించిన సర్వే ఫలితాలను తాజాగా విడుదల చేసింది టైమ్స్ నౌ.

నేను సీఎం కావడం ముఖ్యం కాదు

మచిలీపట్నం, అక్టోబర్ 2 (మనం న్యూస్): తాను సీఎం అవుతానా లేదా అన్నది ముఖ్యం కాదని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన.. టీడీపీ కలిసి పోటీచేసి గెలుపొందడమే ప్రధాన లక్ష్యమని తేల్చిచెప్పారు. ఈసారి జరిగే ఎన్నికలు అమీతుమీ యుద్ధమే. మనమే గెలుస్తామని జనసైనికులకు భరోసా ఇచ్చారు. సోమవారం రాత్రి కృష్ణా జిల్లా మచిలీపట్నం లోని సువర్ణ కల్యాణ మండపంలో పార్టీ నాయకులతో ఆయన అంతర్గత సమావేశం నిర్వహించారు. జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, బండ్రెడ్డి రామకృష్ణ, బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసే పోటీచేస్తాయని పునరుద్ఘాటించారు. ఎన్నికలు పూర్తయి ఫలితాలు వచ్చాక అధికారం ఎవరికి అందుతుందనే అంశంపై మాట్లాడుకుందామని చెప్పారు. జనసైనికులు సీఎం పదవిపై పంతాలకు పోకుండా కలిసి సాగాలన్నారు. ఒక్క సామాజిక వర్గం మద్దతుతో అధికారం రాదన్న విషయం గ్రహించాలని సూచించారు. వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే డ్రాకులా మాదిరిగా ప్రజల రక్తం తాగేస్తాడని హెచ్చరించారు. ఆయన వద్ద ప్రైవేటు సైన్యం ఉందని, గతంలో బెంగుళూరులో ఎస్ఐ స్థాయి అధికారిని కొట్టి స్టేషన్లో ఉంచిన ఘనత వారికుందన్నారు.

అటవీ శాఖ క్లియరెన్స్ ఇస్తేనే..

తిరుమల,అక్టోబర్ 2, మనం న్యూస్: అ

చేసిన తప్పులను సరిదిద్దుకుంటే జీవితం బాగుంటుంది

- ఖైదీలుగా ఉన్నవారు నిరాశతో ఉండ కుండా ఉండేందుకు వారిలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తగు చర్యలు చేపడతాం
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ
- గాంధీజీ అనుసరించిన సత్యం, అహింస మార్గాలని ఆచరించాలి : జిల్లా కలెక్టర్

చిత్తూరు, అక్టోబర్ 2, మనం న్యూస్: చేసిన తప్పిదాలను సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని, న్యాయ సేవకు కూడా నోచుకోలేని పలువురికి సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయ సేవలు కూడా ఉచితంగా అందించడం జరుగుతుందనిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు.గాంధీ జయంతి సందర్భంగా జిల్లా జైలులో ఖైదీల దినోత్సవం జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ముఖ్య అతిథులు గా విచ్చేయగా. అడిషనల్ ఎస్పీ సుధాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కరుణ కుమార్ మాట్లాడు తూ చేసిన తప్పిదాలను సరిదిద్దుకునే అవకాశంఉంటుందని, న్యాయ సేవకు కూడా నోచుకోలేని పలువురికి సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయ సేవలు కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఖైదీల సంక్షేమం మరియు ఆరోగ్యం కోసం జైలు అధికారులతో కలిసి క్యాంపులను నిర్వహించడం జరుగుతుందనన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఏర్పాటు ఖైదీలలో నైపుణ్యతతో విడుదల అయ్యా కస్త్రవర్తనతో మేలిగేటట్లు చూస్తామని అన్నారు. రానున్న కాలంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఖైదీలుగా ఉన్న వారికి న్యాయ సహాయంఅందించేందుకు ప్రభుత్వం వైపు నుంచి తగు చర్యలుతీసుకోవాలని ఆదేశించడం జరిగిందనన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూపుట్టుకతో ఎవరు ఖైదీలు కారని ఆవేశంతో చేసిన చిన్న చిన్న తప్పుల కు జైలుకు రావడం జరుగుతుందని ఈ జైలు జీవితంలో మంచి మార్పులు తెచ్చుకొని జీవితాన్ని సుఖమయం చేసుకునేలా చూడాలనన్నారు.ఈ కార్యక్రమంలో జైలు అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి ఈ జైలు ఉంటుందని ప్రస్తుతం జిల్లా జైలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని, ఖైదీల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడానికి వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచడం జరిగిందన న్నారు.గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచిపెట్టారు. జైల్లో నిరంతరం వారిలో మార్పుకు కృషి చేసే వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్,బ్రహ్మ కుమారి వారికి జ్ఞాపికలు అందజేశారు.

గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ నిర్వహించిన సర్పంచ్

నారాయణవనం, అక్టోబర్ 2, మనం న్యూస్ : నారాయణవనం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ శారద గణేష్ ఈవో షణ్ముఖం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డ్ మెంబర్లు ఎంపీపీ దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ సొరకాయలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం సర్పంచ్ శారదా గణేష్ మాట్లాడుతూ పరిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచ్ శారద గణేష్ అన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే వ్యాదులు దూరంగా ఉంటాయన్నారు. అనంతరం గ్రామ అభివృద్ధి బడి ఈడు పిల్లల భవిష్యత్తు రైతు భరోసా నూతన పెన్షన్లు తాగునీటి కొరత స్మశాన వాటిక రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకాలను ప్రజల ముంగిట్లోకి తీసి వెళ్లి చేరవేయాలని తెలిపారు. అనంతరం ప్రజలు మెచ్చి మనకిచ్చిన ఈ అవకాశాన్ని మనం సక్రమంగా చేస్తేనే మనల్ని మళ్లీ ప్రజలు ఎంచుకోగలుగుతారని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో అమూల్యమైన పథకాలని ప్రజలకి అందిస్తున్నారు వాటిని మనం సక్రమంగా ప్రజలకి అందించాలన్నారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంతో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మన గ్రామ పంచాయతీలో గ్రామసభ పెట్టడం చాలా సంతోషమని కొనియాడారు. ఈరోజు రాష్ట్రంలో గాంధీజీ కలలు కన్న గ్రామ సర్వ రాజ్యాన్ని గ్రామ/ వార్డు సచివాలయాలు పెట్టి నిజం చేసి చూపించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. అనంతరం పరిశుద్ధ కార్మికులకు వర్షంలో తడవకుండా ఉండడానికి వారికి రైన్ కోట్ అందజేశారు. అనంతరం పంచాయతీ ఈవో షణ్ముఖం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి గురించి వార్డు నెంబర్లకు పరిశుద్ధ కార్మికులకు సచివాలయ ఇబ్బందులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంతో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ హక్కుల సాధనకై శాంతియుత పోరాటమార్గాన్ని ప్రవచించి, ఆచరణలో చూపిన మహాత్మ గాంధీ చిరస్మరణీయులు... ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం, అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద గణేష్ ఈవో షణ్ముగం. మండల కన్వీనర్ సొరకాయలు. ఎంపీపీ దివాకర్ రెడ్డి. డిసిసి డైరెక్టర్ ఊరప్ప. దురై రాజు. అన్నాదురై. కలవానంన్.వార్డ్ నెంబర్లు సచివాల యసిబ్బందిలు పరిశుద్ధ కార్మికులు. తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం మెరుగు

- ఆదాయపు పన్ను శాఖ,రెవెన్యూ సెంట్రల్ బోర్డు డైరెక్ట్
- టాక్సెస్ మెంబర్ ప్రవీణ్ కుమార్ వెల్లడి

తిరుపతి, అక్టోబర్ 2, మనం న్యూస్: మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ప్రజా ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆదాయపు పన్ను శాఖ జాతీయ బోర్డు సభ్యులు ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఆదివారం పరిసరాల పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని స్వచ్ఛతా హి సేవాలో బాగంగా తిరుపతి లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక మంచాల వీధిలోని రాజన్న పార్కు వద్ద తిరుపతి జిల్లా ఆదాయపు పన్ను శాఖ వారు నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పర్విన్ కుమార్ పాల్గొని రోడ్లను శుభ్రం చేసి అక్కడి చెత్తను తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇల్లు మనం పని చేసే కార్యాలయాలతో పాటు పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు.తద్వారా పరిశుభ్రత తో పాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు.ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ తిరుపతి ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్ సామ్రాట్ మాట్లాడుతూ తిరుపతికి ప్రతినిత్యం వేలాది మంది భక్తులు లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఇటువంటి పవిత్ర క్షేత్రంలో ప్రతినిత్యం రోడ్లు పరిసర ప్రాంతాలు నివాస ప్రాంతాలు ఆహ్లాదకరంగా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ తిరుపతి జాయింట్ కమిషనర్ తోట వెంకట వంశీధర్ మాట్లాడుతూ తిరుపతిలో రాజన్న పార్కుకు ప్రతిరోజూ అనేక మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని ఈ ప్రాంతాన్ని తాము స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగాఎంపిక చేసి, పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశంతో తమ శాఖ ఉన్నత అధికారుల సూచనతో చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను శాఖ సిబ్బందితోపాటు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజకుమార్ పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించండి

- జిల్లా రెవెన్యూ అధికారి

చిత్తూరు, అక్టోబర్ 2, మనం న్యూస్ :జిల్లా కేంద్రంలో ఈ నెల 03 వ తేదీన నిర్వహించే ఏపీపీఎస్సీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్ఓ ఎన్. రాజశేఖర్ సంబంధింత అధికారులను ఆదేశించారు. సోమవారం డి ఆర్ ఓ ఛాంబర్ నందు ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ గ్రేడ్ 2, టెక్నికల్ అసిస్టెంట్, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, జూనియర్ ట్రాన్స్లేటర్ ఇన్ తెలుగు, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, ఫుడ్సేఫ్టీ ఆఫీసర్, గ్రూప్ 4 సర్వీసెస్, సివిల్ అసిస్టెంట్ సర్జెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న 152 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రం కు సమీపంలో ఆర్వీఎస్ నగర్ వద్ద ఉన్న ఎస్వీ సెట్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని చెప్పారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించొద్దని ఆయా అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారికి తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా రవాణా సౌకర్యం కల్పించాలన్నారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ వాసుదేవన్, ఏపీపీఎస్సీ నుంచి నందగోపాల్, వన్ టౌన్ సీఐ విశ్వనాధరెడ్డి, లైజన్ ఆఫీసర్ ధనంజయలు, తదితరులు పాల్గొన్నారు.

నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమించిన మండల పార్టీ అధ్యక్షులు

బంగారుపాలెం, అక్టోబర్ 2 , మనం న్యూస్ : బంగారుపాలి మండలం నుండి తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ సుచిత్ర ప్రకాష్. మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు అరెస్టు సందర్భంగా దీక్ష చేపడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు సోమవారం ఐదు గంటలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అజా జయప్రకాష్. నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ గౌడ్. హేమచంద్ర నాయుడు. లోకం నాయుడు. వంశి. అశోక్. దేవాని. కృష్ణకుమారి. రాజా. గణపతి.కవి. చంద్రశేఖర్. రాఘవేంద్ర నాయుడు. రాజేంద్రనాయుడు. రాము. నర సింహనాయుడు జాకీర్. హరిప్. స్వామి యాదవ్.కమలారెడ్డి తెలుగుదేశం పార్టీ. నాయకులు పాల్గొన్నారు.

ఘనముగా 154వ గాంధీజయంతి వేడుకలు

- ఎంపీడీవో. ఎమ్మార్వో. పోలీస్టేషన్ పలు ప్రభుత్వ కార్యాలయంలో

బంగారుపాల్యం, అక్టోబర్ 2, మనం న్యూస్ : పలు ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో 1504వ గాంధీ జయంతి ఎంపీటీసీలు. సర్పంచులు రాజకీయ నాయకులు. ఇన్చార్జి ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి. తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తాసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ నాగరాజు రావు. ఎస్సులు. ఏఎస్ఐలు.పోలీస్ సిబ్బంది. ఎంఈఓ కార్యాలయంలో నాగేశ్వరావు. ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల హెచ్ఎంలు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శిరీష. పలు కార్యాలయంలో వారి వారి 154వ గాంధీ జయంతిని చిత్ర పూలమాల వేసి గాంధీతాతకు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ గాంధీ తాత చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒకరు నడవాలని హరి ప్రసాద్ రెడ్డి. ఇన్చార్జి తాసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి. సీఐ నాగ రాజు రావు. ఎస్సు తెలిపారు. గాంధీ తాత చేసిన సేవలతో పాటు ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. ఎంపీడీవో సిబ్బంది. తాసిల్దార్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ఈవో మునికృష్ణయ్య ఆకస్మిక మృతి పట్ల టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

- మునికృష్ణయ్య భౌతిక కాయానికి నివాళ్లర్పించిన భూమన

తిరుపతి, అక్టోబర్ 2, మనం న్యూస్: తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ ఈవో మునికృష్ణయ్య ఆకస్మిక మృతి పట్ల టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక పట్నాలు వీధిలోని వారి నివాసం వద్ద సోమవారం ఉదయం మునికృష్ణయ్య భౌతిక కాయానికి పూల మాల వేసి, నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మునికృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మునికృష్ణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ అధికారులతో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు. కుటుంబ సభ్యులకు అందాల్సిన ప్రయోజనాలను త్వరగా ఇవ్వాలని, కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇప్పించాలని సూచించారు.

అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తి మహాత్మా గాంధీ

- కలికిరి నారాయణ స్వామి

పాకాల, అక్టోబర్ 2,మనం న్యూస్:అహింసే ఆయుధం గా మన భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తి మహాత్మా గాంధీ అని పీసీసీ కార్యదర్శి, చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కలికిరి నారాయణ స్వామి కొనియాడారు. సోమవారం పాకాలలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలికిరి నారాయణ స్వామి మాట్లాడుతూ భారత జాతికి గాంధీ మహాత్ముడు చేసిన సేవలను కొనియాడారు. ఉప్పు సత్యాగ్రహం అని పిలుచుకునే దండి యాత్ర, క్విట్ ఇండియా లాంటి ఎన్నో పోరాటాలను చేసి భారత జాతిని ఏక తాటిపై నడిపి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయులు మహాత్మా గాంధీ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్, రవి,రియాజుద్దీన్, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు

గాంధీజీ మార్గం అనుసరణీయం

- మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 2, మనం న్యూస్: గాంధీజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి.కమిషనర్ హరిత ఐఏఎస్మహాత్మ గాంధీజీ మార్గం అనుసరణీయమని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, కార్పొరేటర్లు, అధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ లు మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప మహనీయుడు గాంధీజీ అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను ఎప్పుడు గుర్తుంచుకోవాలని అన్నారు. నేటి యువత అహింసా మార్గాన్ని అనుసరించి గాంధీజీ మార్గంలో ముందుకు సాగాలన్నారు. అహింసా మార్గం ద్వారా నేటి యువత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శైలజ, రేవతి, ఆదిలక్ష్మి, వట్టికుంట నారాయణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్.వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మీడియ రక్షణ చట్టం.. కమిషన్ ఏర్పాటు చేయాలి

- ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

తిరుపతి, అక్టోబర్ 2, మనం న్యూస్: తిరుపతి గాంధీ విగ్రహం ఎదుట నిరసనమీడియా రక్షణకు చట్టం, కమిషన్ ఏర్పాటు చేయాలి అని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్, కార్యదర్శి నరేంద్ర డిమాండ్ చేశారు. నేడు జర్నలిస్టులు దాడులు, హత్యలు, అరెస్టులు, మాఫియా బెదిరింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపులో భాగంగా సోమవారం ఉదయం తిరుపతి గాంధీ విగ్రహం ఎదుట మౌన ప్రదర్శన నిర్వహించారు. జాతిపిత విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రైల్వేలో రాయితీ పాసులను తక్షణం మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు స్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు ప్రజాసంఘాలు సంఘీభావం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు నరసింహారెడ్డి, పద్మనాభం, కోశాధికారి చంద్రబాబు, కార్యవర్గ సభ్యులు రాజు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరిబాబు, జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, లావణ్య, యూనియన్ నాయకులు కృష్ణయ్య, సుబ్బారాయుడు, మనోజ్, గురుమూర్తి, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

తిరుపతి, అక్టోబర్ 2, మనం న్యూస్: మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా వినియోగదారుల సేవే పరమావధిగా విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమాల్లో గాంధీజీ అవలంభించిన మానవతావాదం, అహింస, శాంతి సిద్ధాంతాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం వుందన్నారు. నేటి యువత గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కుల, మత బేధాలను విడనాడి సమాజ శ్రేయస్సుకు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. సంస్థ ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు అత్యుత్తమ సేవలందించడం ద్వారా సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం డైరెక్టర్ వి.ఎస్. బాబు మాట్లాడుతూ కేవలం భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాల్లో కూడా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడం గొప్ప విషయమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, వై. లక్ష్మీనరసయ్య, పి. అయూబ్ ఖాన్, డి.వి. చలపతి, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, చంద్రశేఖర్ రావు, గోపాల కృష్ణ, మురళి, సురేంద్ర రావు, శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన జడ్పీ చైర్మన్, కలెక్టర్

- జాతి పిత మహాత్మాగాంధీ కన్న కలల్ని ముఖ్యమంత్రి నిజం చేసే విధంగా గ్రామ స్వరాజ్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు
- గ్రామాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోంది : జిల్లా పరిషత్ చైర్మన్
- స్వాతంత్ర సమరంలో జాతిపిత పాటించిన సత్యం, అహింసలను ఆదర్శంగా తీసుకోవాలి
- గాంధి అందించిన సేవలు భారతీయులుగా అందరం మననం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్
- గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం
- గాంధీజీ కలలు కన్న రాజ్యం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది : చిత్తూరు ఎమ్మెల్యే

చిత్తూరు,అక్టోబర్ 2 మనం న్యూస్ : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చిత్తూరు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్,చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు,చిత్తూరు నగర మేయర్ అముద,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రమ్య,చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, కమిషనర్అరుణ, ఆర్ డి ఓ రేణుకా, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నెరవేర్చడం జరిగిందని తద్వారా ఆయన ఆశయాలను పాటించడం జరుగుతుందని ఇదే స్ఫూర్తితో పనిచేసి మరింత గా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామనన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడు తూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ జీ పాత్ర ఎంతో విలువైనదని ఆయన అందించిన సేవలను మరువ లేనివి అని, సత్యం అహింసా మార్గంలో పయనించిస్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న విధానం ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలనన్నారుచిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలని గాంధీ జీ కలలు గన్నారని గ్రామాలనుఅభివృద్ధి చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక స్థితిగతులు మార్చడానికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆంధ్ర రాష్ట్రంలో ఉందని గాంధీజీకి నిజమైన నివాళిఅర్పించినట్లుగా ఉందనన్నారు.

జాతిపితకు పూలమాల వేసి నివాళులర్పించిన బియ్యపు

- పవిత్ర రెడ్డి

తొట్టంబేడు, అక్టోబర్ 2, మనం న్యూస్: మండల కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా సోమవారం నాడు తొట్టంబేడు మండల ఎంపిడివో కార్యాలయం నందు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తొట్టంబేడు మండల ఇంఛార్జి బియ్యపు.పవిత్ర రెడ్డి ఈ సంధర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ/వార్డు సచివాలయాలు పెట్టి నిజం చేసి చూపించారు,గాంధీజీ పేదరికాన్ని తగ్గించడం, మహిళల హక్కులను విస్తరించడం, మతపరమైన మరియు జాతిపరమైన స్నేహాని నిర్మించడం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేశారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఎంపిపి ఉన్నం నిర్మలమ్మ, మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ్ నాయుడు,సింగిల్ విండో చైర్మన్ మని నాయుడు, చంద్రయ్య నాయుడు, భాస్కర్ రెడ్డి,ఎంపీటీసీలు వేమలయ్య, సుబ్రమణ్యం, సర్పంచ్లు సుబయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, శంకర్, సుబ్రమణ్యం నాయుడు, మని, దీపక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు

కుప్పం, అక్టోబర్ 2, మనం న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కుప్పం నందు పొలిటికల్ సైన్స్ హిస్టరీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఆంగ్లేయుల పాలన నుండి శాంతియుతంగా భారతదేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో అగ్రగన్యుడు కొల్లాయి కట్టి చేత కర్రపెట్టి నూలు వడికి మురికివాడలను శుభ్రం చేసి అన్ని మతాలను కులాలను ఒకటి చేసిన వ్యక్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ తెలియజేశారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నారాయణమూర్తి మాట్లాడుతూ 20 వ శతాబ్దంలో రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన వ్యక్తి అని సి ఎన్ ఎన్ జరిపిన సర్వేలో ప్రజలు గుర్తించారని తెలియజేశారు వెంకటాచలం హిస్టరీ లెక్చరర్ మాట్లాడుతూ గోపాలకృష్ణ గోకలే ప్రోత్సాహంతో గాంధీజీ రాజకీయ ప్రవేశం చేసి ఎదురులేని నాయకుడు అని పించుకోవటమే కాక బాపు మహాత్మ ప్రజల చేత పిలిపించుకున్నారూ ఈ కార్యక్రమంలో శ్రీమతి వినోద శ్రీనివాసులు విద్యార్థులు అధ్యాపకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

మునిసిపాలిటీలో ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి

కుప్పం, అక్టోబర్ 2, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీలో భారత జాతిపిత స్వాతంత్ర సమరయోధులు శ్రీ మహాత్మా గాంధీజీ గారి జయంతి సందర్భంగా మున్సిపాలిటీలో శ్రీ మహాత్మా గాంధీజీ గారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలుపుతూ నివాళులు అర్పించారు. అదేవిధంగా జై కిషన్ నినాదంతో దేశ సమైక్యతను ప్రపంచానికి వెలుగెత్తి చాటి చెప్పిన జాతి నేత లాల్ బహదూర్ శాస్త్రి గారికి కూడా జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలో అతిరథ మహారతులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.మునికృష్ణ నాయుడు

తిరుపతి, అక్టోబర్ 2, మనం న్యూస్ : గాంధీ జయంతిని పురస్కరించుకొని తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు బి. మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక తిరుపతిలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల గాంధీ విగ్రహం ముందు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసాయుత మార్గంలో గాంధీజీ మన దేశానికి స్వాతంత్రం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించారు అన్నారు .దేశం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగశీలి మన జాతిపిత గాంధీ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, ఆయన ఎంచుకున్న మార్గాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క భారతీయుడు నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పూల మాల వేసి జాతిపితకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి. మునికృష్ణ నాయుడు, కార్యదర్శి ముబారక్ బాషా, సభ్యులు మోహన్ సుందరం, కస్పా పద్మనాభన్, తహసనున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

న్నగ్రామ స్వరాజ్యం సాధిద్దాం

- సర్పంచ్ ముదికుప్పం రూప రామమూర్తి

చంద్రగిరి, అక్టోబర్ 2, మనం న్యూస్ : చంద్రగిరి గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జయంతిని గ్రామ సర్పంచ్ ముదికుప్పం రూప రామమూర్తి ఘనంగా నిర్వహించారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆమె మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో మహేశ్వరయ్య, పంచాయతీ అధికారులు ఆదెమ్మ, నాగరాజు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై ఊరేగిన విగ్నేశ్వరుడు

కాణిపాకం, అక్టోబర్ 2, మనం న్యూస్ : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా సోమవారం సూర్యప్రభ వాహనంపై విగ్నేశ్వరుడు ఊరేగారు కీర్తిశేషులు రాజమ్మ మరియు కీర్తిశేషులు రాజశేఖర్ నాయుడు గార్ల కుమారులు ఇంద్రసేన నాయుడు వారి బ్రదర్స్ బొమ్మసముద్రం ఉభయదారులుగా వ్యవహరించారు ఉదయం మూలవిరాట్ కు అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరణ చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతించారు రాత్రి సిద్ధి బుద్ధి సమేత వినాయక స్వామి వారికి ఉభయ దారులు ఉభయవస తీసుకురాగా ఆలయ అలంకరణ మండపంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితుల మంత్రాచనాల మధ్య స్వామివారిని సూర్యప్రభ వాహనంపై ఆసీనులు చేశారు వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన సూర్యప్రభ వాహనంపై విగ్నేశ్వరుడు కానిపాక పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు మంగళ వాయిద్య తాళమేళ తణుల మధ్య సిద్ధిబుద్ధి సమేత వినాయక స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్ చైర్మన్ మోహన్ రెడ్డి జై ఓ ఎస్ వి కృష్ణారెడ్డి ఆలయ సిబ్బంది ఉభయదారులు భక్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను ఖండిస్తూ ఏపీడబ్ల్యూజే ధర్నా

- గాంధీ మహాత్మునికి వినతి పత్రం అందించిన జర్నలిస్టు ప్రతినిధులు

చిత్తూరు,అక్టోబర్ 2,మనం న్యూస్ : ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి ఏపీయూడబ్ల్యూజే కన్వీనర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లోకనాథం మాట్లాడుతూ రోజు రోజుకి మీడియాపై దాడులు పెరుగుతోందని ఈ దాడులను అరికట్టే జర్నలిస్టుల కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్కు విశిష్ట అధికారాలను ఇవ్వాలని కోరారుఅనంతరం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న మీడియా ప్రతినిధుల పైన దాడిని ఖండిస్తున్నాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని కోరారు కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు మురళి ప్రెస్ క్లబ్ కార్యదర్శి అశోక్ కుమార్ ట్రెజరర్ పవన్ ప్రెస్ క్లబ్ మాజి అధ్యక్షుడు రమేష్ బాబు గజపతి, చందు బాల, నవీన్, శివ, నరేష్, స్వామి, చంద్ర, వరదరాజులు తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన ఇళ్ల స్థలాలు మంజూరు

- అధ్వాన్నంగా మారినహెల్త్ కార్డులు పరిస్థితి
- ఏపియూడబ్ల్యుజె జిల్లా సెక్రటరీ సుబ్రమణ్యం

చంద్రగిరి, అక్టోబర్ 2, మనం న్యూస్: జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కోసం ప్రత్యేక పథకం తీసుకు వస్తానని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏపియూడబ్ల్యుజె యూనియన్కు ఇచ్చిన హామీ అటకెక్కిందని జిల్లా సెక్రటరీ గల్లా సుబ్రమణ్యం ఆరోపించారు. సోమవారం చంద్రగిరి బాయ్స్ స్కూల్ లో గాంధి విగ్రహం దగ్గర సేవ్ జర్నలిజం ,సేవ్ డెమోక్రసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ జయంతిని పురష్కరించుకుని జర్నలిస్టులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్లకార్డలతో తమ సమస్యలను ఏకరు పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్, ఏపియూడబ్ల్యుజె యూనియన్ పిలుపు మేరకు సేవ్ జర్నలిజం డేను నిర్వహించడం జరిగిందన్నారు. గత నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదుని అడ్డగోలు నిబంధనల కారణంగా అక్రెడిటేషన్ జారీ అరకొరగా జరిగిందన్నారు. దాదాపు పన్నెండు వేలమంది అర్హులైన జర్నలిస్టులు అక్రెడిటేషన్ పొందలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డుల పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారైందని దుయ్యబట్టారు. ప్రమాదబీమా పథకం పూర్తిగా అటకెక్కిందని, కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం జీఓ అమలును నిలిపి వేయడంతో పాటు, దానికి ప్రత్యామ్నాయంగా మెరుగైన సహాయం చేద్దామని అంటూ చెప్పిన ప్రభుత్వ పెద్దలహామీ కూడా అలాగే మూలన పడివుందన్నారు. జర్నలిస్టులపై పలు జిల్లాల్లో దాడులతో పాటు జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేకచట్టం చేయాలని, గతఏడాది కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు రైల్వేలో గతంలో ఉన్న ప్రయాణరాయితీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలతో పాటు జాతీయస్థాయి డిమాండ్లను కూడా జోడించి సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు పాల్గొన్నారు.

వెంకట రామాపురంలో పెద్ద ఎత్తున చంద్రబాబు దీక్షకు మద్దతుగా సంఘీభావ దీక్ష

రామచంద్రాపురం, అక్టోబర్ 2, మనం న్యూస్: రామచం ద్రాపురం గాంధీ జయంతి సందర్భంగా నారా చంద్రబాబు నా యుడు జైల్లో ఒక్కరోజు దీక్షను చేపట్టిన సందర్భంగా రామచం ద్రాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఒకరో జుదీక్ష చేపట్టారు. వెంకట రామాపురంలో తెలుగు దేశం పార్టీ పంచాయతీ కన్వీనర్ లోకేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులుని రాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ట్రెజరీ నాయకుడు ఈతమెక్కల ఉమాపతి నాయు డు పాల్గొని దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వైసీపీ ప్రభుత్వం కావాలని ఎన్నికల సమయంలో ఏమీ ఆ.దారాలు లేకున్నా కావాలనే చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో ఉంచారని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆనాడు దేశ సంప దను కొల్లగొడుతున్న తెల్లదొరలను ఎలా తరిమికొట్టామో, ఈ నాడు రాష్ట్ర సంపద కొల్లగొడుతూ రాష్ట్రం రావణ రాష్ట్రంగా మార్చిన జగన్ మోహన్ రెడ్డిని 2024వ సంవత్సరంలో జరిగే ఎన్ని కలలో ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదే శం పార్టీ సీనియర్ నాయకుడు దొరస్వామి నాయుడు, ధనంజ య నాయుడు, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వినాయక స్వామి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, అక్టోబర్ 2, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయ సూర్య గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో చిత్తూరు డి ఎస్పి శ్రీనివాస్ మూర్తి, సూపర్డెంట్ కోదండపాణి, వాసు, సి.ఐ రవి శంకర్ రెడ్డి, చిత్తూరు కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

అట్టహాసంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

మదనపల్లి, అక్టోబర్ 2, మనం న్యూస్: మదనపల్లె మండలం కోళ్ళ బైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగినది . వెలుగు సిబ్బంది అందరూ కలసి మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. వెలుగు సిబ్బంది గీత గారు వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి గారిని, వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి గారిని, వెలుగు సిబ్బంది అయినా రాధమ్మ గారిని, జయంతి గారిని, విజయకుమారి గారిని, సుధా రాణి గారిని, రామ దేవి గారిని, వసుంధర గారిని, శ్రీజ గారిని, అయేషా గారిని, యస్మిన్ గారిని, రమాదేవి గారిని, రమ్య గారిని వేదిక పైకి ఆహ్వానించగా వృద్దులు పుష్పగుచ్చాలను అందజేశారు. మొదటగా గీత గారు మాట్లాడుతూ మహాత్ముని సేవలు ఈ దేశ అభివృద్ధికి తొలి మెట్టు అని భావితరాలు ఆయనను స్ఫూర్తి దాయకంగా మలు చుకోవాలని తెలిపారు, ప్రతి ఒక్కరు అహింసను పాటించాలని తెలిపారు. తరువాత వెలుగు ప్రిన్సిపాల్లీనా కుమారి గారు మహాత్మునిపై గీతాలాపన చేయగా ప్రతి ఒక్కరు హర్ష ధ్వనులతో అభినందడించారు. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు, సత్యము, అహింసలు గాది నమ్మే సిదంత మూలాలు అని తెలిపారు. అనంతరం మదనపల్లె నియోజకవర్గం మీ. నవాజ్ భాష గారి జన్మదిన వేడుకలు ఎంతో అట్టహాసంగా వెలుగు చిన్నారులు మరియు వృద్దుల మధ్యన జరుపుకోవడం జరిగినది. వీ.నా. నవాజ్ భాష గారి జన్మదిన సందర్భంగా వెలుగు సంస్థ నందు అన్నదాన కార్యక్రమాన్నిఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ దీరమణ గారు నిర్వహించారు. ఈ కార్యక్రమాలో మదనపల్లె నియోజకవర్గం వీ.నా. నవాజ్ భాష గారు, ఎం. ఉదయ్ కుమార్ రెడ్డి గారు, వాసుదేవ రెడ్డి గారు, సుబ్బా రెడ్డి గారు, దేవేంద్ర రెడ్డి గారు, రఘునాథ రెడ్డి గారు, శారద గారు,తదితర వైఎస్సార్ సీపీ నాయకులూ, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి గారు, వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి గారు, స్వీటీ గారు, వెలుగు సిబ్బంది, వృద్దులు, చిన్నారులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ చిరస్మరణీయులు ఆదర్శనీయులు

- జిల్లా కలెక్టర్ కే.వెంకట రమణారెడ్డి

తిరుపతిటౌన్, అక్టోబర్ 2, మనం న్యూస్: మహాత్మా గాంధీ జీవితం అందరికీ ఆదర్శనీయం అనుసరణీయం అని, వారు చిరస్మరణీయులు అని గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొని గాంధీ గారికి ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అక్టోబరు 2, 1869 లో గుజరాత్ లోని పోరుబందర్ అనే కుగ్రామంలో జన్మించారని వారు అనేక స్వాతంత్రోద్యమ కార్యక్రమాలలో పాల్గొని అహింసా మార్గాన స్వాతంత్ర్య సాధనకు ప్రజలలో చైతన్యం కలిగించి భారతదేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. సత్యము, అహింస గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలనీ సహాయ నిరాకరణ, సత్యాగ్రహము చేపట్టి స్వాతంత్ర్య భారతావనిని మనకు అందించారని కొనియాడారు. గ్రామ స్వరాజ్యంతోనే దేశ అభివృద్ధి సాధ్యమని నమ్మి వాటి అభివృద్ధి సాధనకు కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి యువత గాంధీ గారిని ఆదర్శంగా తీసుకుని తమ దైనందిన జీవితంలో వారి అడుగు జాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిశోర్, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బిగ్ స్కెచ్

(మొదటిపేజీ తరువాయి)

పసుపు రైతులతో కలిసి ఎంపీ అర్వింద్ భారీ ర్యాలీ నిర్వహించడం విశేషం. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిజామాబాద్‌లో నిర్వహించే ఇందూరు ప్రజాగర్జన సభలో పాల్గొననున్నారు. త్వరలోనే నిర్మల్, కరీంనగర్‌లలో ప్రధానమంత్రి సభలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర నాయకత్వం చెబుతోంది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బీజేపీ రెడీ అవుతోంది. మరింత మంది జాతీయ నాయకులు తెలంగాణలో పర్యటించేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం కార్యాచరణను సిద్ధం చేస్తోంది.

పసుపు బోర్డుతో ఫుల్ జోష్

మహబూబ్ నగర్ పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పసుపుబోర్డు ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడం, ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు బీజేపీ క్యాడర్‌లో కొత్త జోష్ నింపాయి. పసుపుబోర్డు విషయంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారానికి బ్రేక్ పడింది. నిజామాబాద్‌లో ఇవాళ రైతులు పెద్ద ఎత్తున పటాకులు కాల్చుతూ, స్వీట్లు పంచుకొంటూ.. పసుపు చల్లుకొంటూ సంబరరాలు చేసుకున్నారు. అటు ములుగు జిల్లాల్లోనూ ట్రైబల్ వర్సిటీ ఏర్పాటుపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

జాతీయ నేతల పర్యటనలు

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నెల 6న హైదరాబాద్ వస్తున్నారు. ఎన్నికలకు సన్నద్ధం చేయడంతోపాటు గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించడమే లక్ష్యంగా ఆయన పర్యటన సాగనుంది. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నిర్మల్, కరీంనగర్ లలో జరిగే సభల్లో పాల్గొంటారు. 10 వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు తెలంగాణకు చుట్టుపక్కల ఉన్న కర్నాటక, మహారాష్ట్ర, ఏపీకి చెందిన పార్టీ జాతీయ నాయకులను, ఎంపీలు, ఎమ్మెల్యేలను రాష్ట్రానికి తీసుకొచ్చిన ప్రచారం చేయించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు.. వాటిలో కేంద్ర వాటాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉపయుక్తంగా ఉంటాయని భావిస్తోంది.

బీఆర్ఎస్‌పై విమర్శల దాడి

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టే చర్యలకూ త్వరలోనే శ్రీకారం చుట్టనుంది. సీఎం కేసీఆర్‌పై.. సర్కారు అవినీతిపై పదునైన వివర్శనాస్త్రాలు సంధించేందుకు ప్లాన్ చేస్తోంది. బీఆర్ఎస్ కు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమనే వాదనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు అస్త్రాలు సిద్ధం చేసకున్నది.

అమిత్ షాకు రిపోర్ట్ కార్డ్

తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, చేపట్టిన కార్యక్రమాలపై బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి సోమవారం ఉదయం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు రిపోర్ట్ కార్డు సమర్పించారు. గెలుపు కోసం ప్లాన్ చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

వారి కలలను నెరవేర్చేందుకు కృషి చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఆయనకు నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఉదయం 7.30 గంటలకు రాజ్‌ఘాట్‌కు చేరుకుని బాపు సమాధి వద్ద నివాళులు అర్పించారు. అంతకుముందు.. ప్రధాని మోడీ గాంధీ జయంతిని పురస్కరించుకుని ట్వీట్ చేశారు. ''గాంధీ జయంతి ప్రత్యేక సందర్భంలో నేను మహాత్మా గాంధీకి నమస్కరిస్తున్నాను. ఆయన నిత్య బోధనలు మన మార్గాన్ని ప్రకాశింపజేస్తూనే ఉన్నాయి. మహాత్మా గాంధీ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంది. ఐక్యత, కరుణ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి మొత్తం మానవాళిని ప్రేరేపిస్తుంది. ఆయన కలలను నెరవేర్చేందుకు మనం ఎల్లప్పుడూ కషి చేద్దాం. అతని ఆలోచనలు ప్రతి యువకుడికి అతను కలలుగన్న మార్పునకు కారకునిగా, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించడానికి వీలు కల్పిస్తుంది.'' అంటూ మోడీ ట్విట్ చేశారు. అంతేకాకుండా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా విజయ్ ఘాట్ వద్ద ప్రధాని మోదీ ఆయనకు నివాళులర్పించారు. అంతకుముందు ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ''లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ.. ఆయన సరళత, దేశం పట్ల అంకితభావం.. 'జై జవాన్, జై కిసాన్' ఐకానిక్ పిలుపు నేటికీ ప్రతిధ్వనిస్తుంది.. తరాలకు స్ఫూర్తినిస్తుంది. భారతదేశం పురోగతి పట్ల అతని అచంచలమైన నిబద్ధత, సవాళ్ల సమయంలో అతని నాయకత్వం ఆదర్శప్రాయంగా నిలిచాయి. బలమైన భారతదేశం కోసం ఆయన దార్శనికతను సాకారం చేసుకోవడానికి మనం ఎల్లప్పుడూ కషి చేద్దాం.'' అంటూ ట్వీట్ చేశారు. ప్రధాని మోడీతోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి మేరకు ఆదివారం దేశవ్యాప్తంగా క్లీన్‌నెస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రులు, అధికారులు పాల్గొని వీధులను శుభ్రం చేశారు. 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్‌లోని ఇటీవలి ఎపిసోడ్‌లో అక్టోబర్ 1 న పౌరులందరూ 'స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదాన్ (స్వచ్ఛంద కార్మికులు)' చేయాలని మోడీ విజ్ఞప్తి చేశారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఇది 'స్వచ్ఛంజలి' అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడీ కూడా పాల్గొన్నారు.

బీహార్‌లో ఓబీసీ, ఈబీసీలే 63శాతం..

- కులగణన సర్వేలో వెల్లడి

పట్నా, అక్టోబర్ 2 : బిహార్లో కులగణన సర్వే నివేదికను ప్రభుత్వం విడుదల చేసింది. ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిపి రాష్ట్ర జనాభాలో 63 శాతంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఈ రిపోర్టును రాష్ట్ర డెవలప్మెంట్ కమిషనర్ వివేక్ సింగ్ సోమవారం విడుదల చేశారు. తాజా నివేదిక ప్రకారం బిహార్ రాష్ట్ర జనాభా దాదాపు 13.07 కోట్లు. వీరిలో అత్యంత వెనుబడిన తరగతుల వారు 36 శాతంగా ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల వారి వాటా 27.13 శాతంగా తేలింది. కులాలవారీగా చూస్తే ఓబీసీ వర్గానికి చెందిన యాదవుల జనాభా అత్యధికంగా ఉందని నివేదిక తెలిపింది. మొత్తం రాష్ట్ర జనాభాలో వీరి వాటా 14.27 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. షెడ్యూల్ కులాల జనాభా 19.7 శాతం, షెడ్యూల్ తెగల జనాభా 1.7 శాతంగా నమోదైంది. జనరల్ కేటగిరీకి చెందినవారి జనాభా 15.5 శాతంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం వీలుకాదని కేంద్రం ప్రభుత్వం తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో తమ రాష్ట్రంలో ఈ ప్రక్రియ చేపడతామని బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ గత ఏడాది జూన్లో ప్రకటించారు. ఈ ఏడాది జనవరిలో కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది. రాష్ట్రంలోని 38 జిల్లాల్లో, రెండు దశల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే, కులగణను వ్యతిరేకిస్తూ పట్నా హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. న్యాయస్థానం వాటిని కొట్టివేస్తూ సర్వేకు అనుమతించింది. దీంతో ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయ స్థానం పరిధిలో ఉంది. కులగణన నివేదిక నేపథ్యంలో.. అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నింటితో సమావేశం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సీఎం నీతీశ్ కుమార్ సోమవారం ఉదయం మీడియాతో అన్నారు. ఈ భేటీలో కులగణన నివేదికపై చర్చిస్తామన్నారు. ఓబీసీ కోటా పెంపు సహా ఇతరత్రా అంశాలపై సమాలోచనలు జరుపుతామన్నారు.

వందలాది మందిని కాపాడిన 12ఏళ్ల బాలుడు..

కోల్‌కత్తా, అక్టోబర్ 2 : పశ్చిమ బెంగాల్లోని 12 ఏళ్ల బాలుడు వందలాది మంది ప్రాణాలను రక్షించాడు. డ్యామేజ్ అయిన రైల్వే ట్రాక్ ను గమనించిన అతను.. తన ఎర్రటి టీ-షర్టును జెండాగా ఉపయోగించి రైలు డ్రైవర్ను హెచ్చరించాడు. తద్వారా పెద్ద రైలు ప్రమాదాన్ని నివారించాడు. పశ్చిమ బెంగాల్లోని మాల్దాలోని రైల్వే యార్డు సమీపంలో సెప్టెంబర్ 28న ఈ ఘటన జరిగింది. ముర్సలీన్ షేక్ అనే బాలుడు యార్డ్లో పనిచేస్తున్న వలస కూలీ కొడుకు. ఘటన జరిగిన సమయంలో ముసలీన్ కొందరు కూలీలతో కలిసి యార్డులో ఉన్నాడు. అక్కడ యార్డుకు సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ కొంతభాగం దెబ్బతినడం, ఓ ప్యాసింజర్ రైలు వేగంగా రావడాన్ని ఆ బాలుడు గమనించాడు. వెంటనే ఆ కుర్రాడు తన ఎర్రటి టీ షర్టు తీసి ఎదురుగా వస్తున్న రైలు వైపు ఊపడం మొదలుపెట్టాడు. రైలు లోకోమోటివ్ పైలట్ సిగ్నల్ను గుర్తించి ఎమర్జెన్సీ బ్రేక్లు వేయడంతో ప్రమాదం తప్పింది. 'మాల్దాలోని 12 ఏళ్ల చిన్నారి తన ఎర్ర చొక్కాను ఊపి రైలు ఆగేలా చేశాడు. ఈ కారణంగా లోకో-పైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేసి ప్యాసింజర్ రైలును ఆపేశాడు. భారీ వర్షాల కారణంగా రైల్వే ట్రాక్ దెబ్బ తినడంతో చిన్నారి ఇలా చేశాడు' అని నార్త్-ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే ప్రతినిధి సబ్యసాచి తెలిపారు. 'ట్రాక్ల క్రింద వర్షానికి దెబ్బతిన్న భాగాన్ని చూసి, బాలుడు సరైన సమయంలో తెలివిగా వ్యవహరించాడు, అప్రమత్తమయ్యాడు' అని అధికారి జోడించారు. అనంతరం ఇంత గొప్ప పని చేసిన ఆ బాలుడిని అధికారులు ప్రశంసించారు. రైల్వే అధికారులు బాలుడికి ధైర్య ధృవీకరణ పత్రంతో సత్కరించారు. నగదు బహుమతిని కూడా అందించారు. స్థానిక పార్లమెంటు సభ్యుడు, డివిజనల్ రైలు మేనేజర్ బాలుడి ఇంటికి వెళ్లి మరీ అతన్ని అభినందించారు. ట్రాక్ దెబ్బతిన్న భాగాన్ని మరమ్మతులు చేసి, కార్యకలాపాలను తిరిగి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

మహా విషాదం..

నాందేడ్, అక్టోబర్ 2 : మహారాష్ట్రలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మరో విషాదం చోటుచేసుకుంది. ఠాణే ప్రభుత్వ ఆస్పత్రి దుర్ఘటన మరువక ముందే తాజాగా నాందేడ్లోని ప్రభుత్వ ఆస్పత్రిలో మరో దారుణం వెలుగుచూసింది. ఒకేరోజు 24 మంది మృత్యువాతపడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మృతుల్లో 12మంది నవజాత శిశువులు ఉండటం పెను విషాదం రేపుతోంది. ఆస్పత్రిలో ఔషధాలు, సిబ్బంది కొరత వల్లే ఈ దారుణం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఆగస్టులో ఠాణేలోని ఓ ప్రభుత్వాసుపత్రిలో ఒకేరోజు 18మంది రోగులు మృతిచెందిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. తాజాగా గడిచిన 24గంటల వ్యవధిలో ఆస్పత్రిలో 24 మంది మృతిచెందగా.. వీరిలో 12మంది నవజాతా శిశువులు ఉన్నారు. మృతుల్లో ఆరుగురు మగ శిశువులు ఉండగా.. ఆరుగురు ఆడ శిశువులు ఉన్నట్టు ఆస్పత్రి డీన్ శంకర్రావు చవాన్ వెల్లడించారు. మిగతా 12 మంది పలు వ్యాధులు, పాముకాటు కారణంగా ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపారు. ఆస్పత్రిలో పలువురు సిబ్బందిని బదిలీ చేయడంతో రోగులకు సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నట్టు చెప్పారు. మరోవైపు, ఈ అంశంపై విపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మూడు ఇంజిన్ల (భాజపా, ఏక్‌నాథ్ శిందే- శివసేన, ఎన్సీపీ- అజిత్ వర్గం) ప్రభుత్వమే ఈ మరణాలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మరణాలపై ఆస్పత్రి వైద్యుడు డా.శ్యామ్రావు వకోడే స్పందించారు. ''ఒక్క వ్యవధిలో 12 మంది చిన్నారులు మృతి చెందారు. మరో 12 మంది వేర్వేరు కారణాలతో మరణించారు. ఆస్పత్రిలో సరిపడా సిబ్బంది లేక ఇబ్బందులు వచ్చాయి. రోగుల కోసం కేటాయించిన బడ్జెట్ సర్దుబాటు కాలేదు'' అని ఆయన పేర్కొన్నారు.

మళ్లీ అదే అజాగ్రత్త..! కఠిన చర్యలు తీసుకోండి: సుప్రియా సూలే

ఆస్పత్రిలో ఒకేరోజు 12మంది నవజాతా శిశువులతో పాటు 24 మంది మృతిచెందిన ఘటనను ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే తీవ్రంగా ఖండించారు. ఈ మరణాలు ఖచ్చితంగా యాదృచ్ఛికం కాదన్న ఆమె.. వీటిపై సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. గతంలో ఠానేలో ప్రదర్శించిన అజాగ్రత్తే ఈసారి కూడా కనిపిస్తోందని విమర్శించారు. ఒకరి తప్పుల్ని మరొకరు కప్పిపుచ్చుకొనేందుకు దాగుడు మూతలు ఆడుతున్నారంటూ ప్రభుత్వం తీరును ఆక్షేపించారు. మహారాష్ట్ర ప్రజల ప్రాణాలంటే అంత చులకనా? అని మండిపడ్డారు. ఆస్పత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో మందులు అందడంలేదని రోగులు వాపోతున్నారని చెప్పారు. ఈ ఘటనలో కఠిన చర్య తీసుకోవాలని సుప్రియా సూలే డిమాండ్ చేశారు. సంబంధిత మంత్రులతో రాజీనామా చేయించాలని, అలాగే, మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని సీఎం ఏక్నాథ్ శిందేను కోరారు.

తీవ్ర దిగ్భ్రాంతికరం.. ఆదిత్య ఠాక్రే

ఈ ఘటనపై శివసేన (యూబీటీ) నేత, మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 12మంది నవజాతా శిశువులు మృతిచెందడం చాలా తీవ్రమైన అంశమన్నారు. ఈ బాధాకరమైన సమయంలో బాధిత కుటుంబాలకు ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు ట్వీట్ చేశారు. సకాలంలో మందులు సరఫరా చేయకపోవడం వల్లే రోగులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని అర్థమవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరత ఏర్పడిందన్న ఆయన.. ముంబయిలోని పలు ప్రభుత్వ, మునిసిపల్ ఆసుపత్రుల్లో మందుల పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. దీని పర్యవసానాలను రాష్ట్ర వ్యాప్తంగా అమాయక ప్రజలు చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితికి వ్యతిరేకంగా తాము గళం విప్పామని.. ప్రభుత్వానికి లేఖలు స్వేతం రాసినట్టు చెప్పారు. కేఈఎం ఆస్పత్రి వ్యవహారంలో పాదయాత్ర చేసినా శిందే సర్కార్ మౌనం వహిస్తోందని విమర్శించారు.

పాలకుల నిర్లక్ష్యంతోనే ఠానేలో చిన్నారుల మృత్యువాత

- బాలల హక్కుల సంక్షేమ సంఘం

మహారాష్ట్ర, ఠానేలోని ప్రభుత్వాసుపత్రిలో 24 మంది చిన్నారుల మృతి పట్ల బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) విచారం వ్యక్తంచేసింది. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా ఈ దుర్భర పరిస్థితి ఎందుకుందని బిహెచ్ఎస్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.గుండు కిష్టయ్య, ఇంజమూరి రఘునందన్లు ప్రశ్నించారు. ఈ ఘటన దరిమిలా పాలకులు ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకుంటారా, కాకమ్మ కబుర్లు చెప్తూ కాలం వెళ్ళ బుచ్చుతారా? అంటూ నిలదీశారు. చిన్న పిల్లల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఖండించారు. నాణ్యమైన విద్య, వైద్యం పొందడం ప్రజల హక్కు అని వాటిని అందించాల్సిన బాధ్యత పాలకులదని వారన్నారు. చిన్నారుల మృతికి మందుల కొరత కారణమని తెలుస్తోందని ఇది అత్యంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు సిగ్గు పడాల్సిన విషయమని వారన్నారు.

వందే భారత్ రైలుకు తప్పిన పెనుప్రమాదం

జైపూర్: ఉదయపూర్ జైపూర్ మధ్య ప్రయాణిస్తున్న వందే భారత్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. రైలు పట్టాల వెంబడి ఇటుక సైజులో ఉన్న రాళ్లను గమనించిన లోకోపైలట్ చాకచక్యంగా వ్యవహరించి ఎమర్జెన్సీ బ్రేకులు వేయడంతో రాళ్లు అమర్చి ఉన్న చోటుకు ముందే రైలు ఆగింది. రైల్వే సిబ్బంది ఈ రాళ్లను తొలగిస్తున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్గా మారింది. సోమవారం ఉదయం సుమారు 7.50 ప్రాంతంలో ఉదయపూర్ నుంచి జైపూర్ వెళ్తున్న వందే భారత్ రైలు లోకో పైలట్ చాలా దూరం నుంచే ప్రమాదాన్ని పసిగట్టారు. చిట్టోగఢ్ వద్ద గాంగ్రార్ సోని యానా స్టేషన్ల మధ్య పట్టాలపై రాళ్లు ఉండటాన్ని గమనించి వెంటనే ఎమర్జెన్సీ బ్రేకులు వేయడంతో రైలు అక్కడి వరకు వెళ్లకుండానే ఆగింది. లోకోపైలట్ సహా కొంతమంది రైల్వే సిబ్బంది వెంటనే స్పందించి ఆ రాళ్లను, జాయింట్ వద్ద ఉన్న రాడ్డును తొలగించారు. వాటితో పాటు పట్టాలను వదులు చేసే పరికరం ఉండటాన్ని గమనించి దాన్ని కూడా తొలగించారు. నిందితులెవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని రైల్వే అధికారులు చెబుతున్నారు. అనంతరం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణం యథాతథంగా కొన సాగింది. రైల్వే సిబ్బంది రాళ్లను తొలగిస్తున్న వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమవడంతో సంచలనంగా మారింది. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రైలు 435 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 6 గంటల 15 నిముషాల్లో చేరుకుంటుంది. గతంలో ఇదే దూరం ప్రయాణించడానికి కనీసం 7 గంటల సమయం పట్టేది. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్య మున్న ఈ రైలును సెప్టెంబర్ 24న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

పేద ప్రజలతో ఆడుకుంటున్నారు

- కులం పేరుతో దేశాన్ని విభజించే కుట్ర..
- మోడీ కీలక వ్యాఖ్యలు..

బోపాల్, అక్టోబర్ 2 : దేశంలో తొలిసారిగా బీహార్ రాష్ట్రం కులగణన చేపట్టింది. దానికి సంబంధించిన వివరాలను సోమవారం ప్రకటించింది. ఇదిలా ఉంటే మధ్యప్రదేశ్ ఎన్నికల్ ప్రచారంలో పాల్గొంటున్న ప్రధాని నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలు కులం పేరుతో దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తపరిచారు. అయితే నేరుగా ప్రతిపక్షాల పేర్లను, సర్వేరు ప్రస్తావించకుండా ప్రధాని గ్వాలియర్లో ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్షాలు అభివృద్ధిని మరిచాయని విమర్శించారు. పేద ప్రజలతో ఆడుకుంటున్నారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్న సమయంలో పేదల భావోద్వేగాలతో ఆడుకున్నారని, ఇప్పుడు కూడా ఇదే ఆట ఆడుతున్నారని, కులం పేరుతో దేశాన్ని విభజించి, నేడు అదే పాపం చేస్తున్నారంటూ మండిపడ్డారు. అప్పుడు అవినీతికి పాల్పడితే, ఇప్పుడు అంతకన్నా ఎక్కువ అవినీతికి పాల్పడుతున్నారని గ్వాలియర్ లో ప్రధాని మోడీ ప్రతిపక్షాలను విమర్శించారు. కులాల వారీగా విభజన చేసే ఏ ప్రయత్నానైనా పాపంగా ఆయన అభివర్ణించారు. ప్రధాని నేరుగా ఏ పార్టీ పేరు తీసుకోకుండా విమర్శలు చేసినా, ఇది బీహార్లోని జేడీయూ ప్రభుత్వం, సీఎం నితీష్ కుమార్ టార్గెట్ గా చేస్తున్నవే అని అంతా భావిస్తున్నారు. మరోవైపు కులగణనను కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ సమర్థించారు. అధికారంలోకి వస్తే దేశం మొత్తం కులగణన చేస్తామని అన్నారు. 2024 ఎన్నికల ముందు కులగణన ప్రధానాంశంగా మారే అవకాశం ఉంది. ప్రతిపక్ష ఇండియా కూటమి కూడా ఇందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

దేశంలో కులగణన చాలా ముఖ్యం..

న్యూఢిల్లీ, అక్టోబర్ 2 : దేశంలో తొలిసారిగా బీహార్ రాష్ట్రం కులాల వారీగా సర్వే చేసింది. కుల గణన ఫలితాలను ఈ రోజు వెల్లడించింది. నితీష్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వం చేసిన ఈ పనిని కాంగ్రెస్ స్వాగతించింది. సామాజిక న్యాయం చేయడానికి, సామాజిక సాధికారత కోసం జాతీయ స్థాయిలో ఇలాంటి కసరత్తు చేయాలని కేంద్రాన్ని కోరింది. దీనిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. బీహార్ లో 84 శాతం మంది ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఉన్నట్లు తేల్చింది. వారి జనాభా ప్రకారం వారి వాటా ఉంటుందని కులగణన రుజువు చేసిందని ఆయన ఎక్స్ లో ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని 90 మంది కార్యదర్శుల్లో కేవలం మగ్గురు మాత్రమే ఓబీసీలు ఉన్నారని, భారత బడ్జెట్ లో కేవలం 5 శాతం మాత్రమే కేటాయించబడుతోందని, కాబట్టి దేశంలో కుల గణన చాలా ముఖ్యమని హిందీలో ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం జనాభా గణన చేపట్టిందని అయితే దాని ఫలితాలను మోడీ ప్రభుత్వం వెల్లడించలేదని కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. మోడీ ప్రభుత్వం కులగణన చేపట్టకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ వర్గానికి హక్కు కల్పించేలా కుల గణణ చేపడతామని కాంగ్రెస్ వెల్లడించింది. ఈ రోజు బీహార్ ప్రభుత్వం కులగణన ఫలితాలను వెల్లడించింది. రాష్ట్ర జనాభాలో ఓబీసీ, ఈబీసీలు అత్యధికంగా 63 శాతం ఉన్నారని వెల్లడించింది. మొత్తం రాష్ట్ర జనాభా 13.07 కోట్లుగా ఉంది. అత్యంత వెనబడిన వర్గం 36 శాతంగా ఉంది, ఇతర వెనకబడిన తరగతులు 27.13 శాతం ఉన్నారు. బీహార్ లో యాదవ జనాభా ఏకంగా 14.7 శాతం ఉన్నట్లు తెలిపింది. 19.65 శాతం ఎస్సీలు ఉండగా, ఎస్టీలు 1.68 శాతం ఉన్నారు. అగ్ర కులాల వారు 15.52 శాతం ఉన్నారు.

స్వర్ణ దేవాలయంలో రాహుల్ సేవ

(మొదటిపేజీ తరువాయి)

అమృత్సర్ చేరుకున్న రాహుల్ గాంధీ.. తలకు నీలం రంగు వస్త్రం కట్టుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల తర్వాత మందిరంలోని సిక్కుల అత్యున్నత స్థానం అకల్ టక్త్‌ను సందర్శించారు. ఆ తర్వాత భక్తులు ఉపయోగించిన గిన్నెలను కడిగే సేవా కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. నేడు ఉదయం జరిగే పల్కి సేవా కార్యక్రమంలోనూ రాహుల్ గాంధీ పాల్గొనే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ పర్యటన వివరాలను పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా వారింగ్ వెల్లడించారు.రాహుల్ గాంధీ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనేందుకు అమృత్సర్ సాహిబ్కు వస్తున్నారని... ఇది పూర్తిగా వ్యక్తిగత, ఆధ్యాత్మిక యాత్ర అని చెప్పారు. కాబట్టి రాహుల్ గాంధీ గోప్యతను మనం గౌరవించాలి. ఆయనను కలిసేందుకు పార్టీ కార్యకర్తలెవరూ వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు.

గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేద్దాం

- జాతి పిత మహాత్మా గాంధీజీకి ఘన నివాళి అర్పించిన ప్రజా ప్రతినిధులు
- జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్

కర్నూలు, అక్టోబరు 02, మనం న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాల సాధనకు అందరూ కషి చేయాలని కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఘన అర్పించిన, అనంతరం నగరంలోని బిర్లా గేట్ జంక్షన్ నందు కర్నూలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉప్పు సత్యాగ్రహం (దండి మార్చ్) విగ్రహాన్ని ఆవిష్కరించిన స్థానిక ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ దండి మార్చి అనగా ''ఉప్పు సత్యా గ్రహం'' (సాల్ట్ సత్యాగ్రహ) అని పిలవబడే ఈ ఉద్యమం 1930లో భారతదేశంలో మహాత్మా గాంధీజీ నేతత్వంలో ప్రారంభించబడిన అహింసాయుత నిరసన, ఈ ఉద్యమం మార్చి 12వ తేది నుండి ఏప్రిల్ 5వ తేది వరకు అంటే 24 రోజుల పాటు కొనసాగిందన్నారు. ఇది భారతదేశ స్వాతంత్ర పోరాటంలో ఒక ముఖ్యమైన సంఘటనగా తెలుపబడిందన్నారు. భారతీయులపై భారీ పన్నులు విధించిన ఉప్పు ఉత్పత్తి మరియు అమ్మకాలపై బ్రిటిష్ వలసరాజ్యాల గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడమే ఈ ఉప్పు సత్యాగ్రహం (దండి మార్చ్) ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గాంధీజీ మరియు అతని అనుచరులు సముద్రపు నీటి నుండి తమ స్వంత ఉప్పును ఉత్పత్తి చేయడానికి సబర్మతి ఆశ్రమం నుండి అరేబియా సముద్ర తీరలోని దండి అనే గ్రామం వరకు 387 కి.మీ. పైగా నడిచి వెళ్లారని, ఈ యాత్ర అంతర్జాతీయ దష్టిని ఆకర్షించిడమే కాక భారతీయ స్వేచ్ఛ కోసం విస్తత ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ స్మారక చిహ్నం దండి మార్చ్‌ను సూచిస్తుందన్నారు. ఈ పదకొండు విగ్రహాల సమిష్టి పది విభిన్న సామాజిక సాంస్కతిక, మత పరమైన ఆర్థిక నేపథ్యాల నుండి గాంధీజీని అనుసరించే వ్యక్తులను సూచిస్తాయని తెలిపారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లడుతూ గాంధీజీ బ్రిటిషుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనుభావుల్లో గాంధీజీ అగ్రస్థానంలో ఉంటారన్నారు. అందుకే వారిని మహాత్ముడని, జాతిపిత అని గౌరవించుకుంటున్నాం అన్నారు. సత్యము, అహింసలనే సిద్ధాంతాలను నమ్మి సత్యాగ్రహం ద్వారా ఆంగ్లేయుల నుండి భారతదేశానికి స్వాతంత్రం అందించారన్నారు. వారు చూపిన బాటలో భావితరాలు ముందుకు వెళ్లాలన్నారు. కులాలూ, మతాలు ఒకటే అని చాటి చెప్పి దేశ ఐకమత్యాన్ని కషి చేశారన్నారు. ఇలాంటి మహనీయులను మనం స్మరించుకుని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ''ఉప్పు సత్యాగ్రహం'' (దండి మార్చ్) విగ్రహాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, వివిధ సంఘాల నాయకులు తదితరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర మేయర్ బి వై. రామయ్య, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, 46వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాస రావు, 41వ వార్డు కార్పొరేటర్ శ్వేతారెడ్డి, 25వ వార్డు కార్పొరేటర్ సిట్రా సత్యనారాయణమ్మ, 17వ వార్డు కార్పొరేటర్ కైపా పద్మలత, 13వ వార్డు కార్పొరేటర్ జయలక్ష్మి, 6వ వార్డు కార్పొరేటర్ లినోఫర్, 7వ వార్డు కార్పొరేటర్ జుబేర్, 4వ వార్డు కార్పొరేటర్ అర్షియా పర్వీన్, అదనపు కమీషనర్ రామలింగేశ్వర్, రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వై.రామేశ్వర్ రెడ్డి, వి.సుమంత్ చౌదరి, సెక్రెటరీ పి.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ పర్వీన్ జబీనా, నగరపాలక సంస్థ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, మాంటిస్వరి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

రగ్బీ ఛాంపియన్స్ అనంతపూర్, నెల్లూరు

- కర్నూలుకు బాల బాలికల లో ద్వితీయ స్థానం దక్కించుకుంది
- ముగిసిన రాష్ట్ర స్థాయి చాంపియన్షిప్

కర్నూలు, అక్టోబర్ 02, మనం న్యూస్: రాష్ట్రస్థాయి బాలుర జూనియర్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్‌ను నెల్లూరు జక్కించుకొనగా, బాలికల విభాగంలో అనంతపురం జట్టు కైవసం చేసుకుంది. సోమవారం స్థానిక నగర శివారులోని ఆదర్శ విద్యా మందిర్ మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ రఘు చాంపియన్షిప్లో కె.వి సుబ్బారెడ్డి విద్యాసంస్థల వ్యవస్థాపకులు కేవీ సుబ్బారెడ్డి ప్రముఖ గ్యాస్ట్రో ఇంట్రోలు డాక్టర్ బి. శంకర్ శర్మ పాల్గొని బహుమతులు అందజేశారు. బాలుర విభాగంలో నెల్లూరు ,కర్నూలు, అనంతపురం చెట్లు వరుసగా ప్రథమ ద్వితీయ తతీయ స్థానాల్లో కప్పులతో పాటు పతకాలను అందుకున్నారు.అలికల విభాగంలో అనంతపురం కర్నూలు గుంటూరు జట్లు వరుసగా ప్రథమ ద్వితీయ తతీయ స్థానాల్లో కప్పు లు ప్రతిభాపత్రాలను పథకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో క్రీడా సంఘ ప్రతినిధులు గుడిపల్లి సురేందర్, రామాంజనేయులు, చంద్రశేఖర రావు, విజయ్ కుమార్ సౌత్ ఇండియా ఇన్చార్జి నో యల్ మ్యాచ్, నాగరత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు మహానుభావుల జయంతి

- వేల్పుల గోపాల్

కర్నూలు, అక్టోబర్ 02, మనం న్యూస్ : కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు నగరం నందు మహాత్మగాంధీ 154 జయంతి కార్యక్రమంలో కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు షణ్ముఖఆచారి మండల ప్రధాన కార్యదర్శి శీనుదాద జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ బిజెపి నాయకులు నటరాజ్ శ్రీధర్ రాముడు సోమన్న దమోదర్ తదితరులు పాల్గొని జయంతి వేడుకను మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు గూడూరు నగరం నందు మాజి భారత ప్రధాన మంత్రి భారతరత్న శ్రీలాల్ బహుదూర్ శాస్త్రి 121 జయంతి వేడుకలలో పాల్గొని నివాళులు అర్పించడం జరిగిన కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పులగోపాల్ కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న బిజెపి గూడూరు నగర ఉపాధ్యక్షుడు భాస్కర్ రామాంజనేయులు హరికృష్ణ సురేష్ మధుతారక్ రాజేష్‌లు పాల్గొన్నారు కర్నూలు నగరంలో స్వదేశి వస్త్రాలను వాడండి మన దేశ ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడీ పిలుపు మేరకు బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పులగోపాల్ కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాలలక్ష్మణ్ నాయుడు రవి కిరణ్ జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ కలలు కన్న స్వావలంభన దిశగా డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమ అడుగులు

Herbalife

విజయవాడ, అక్టోబర్ 02, మనం న్యూస్: పరిశ్రమ రంగంలో కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చి భారతదేశం ఆర్థిక స్వావలంభనను సాధించాలని జాతిపిత మహాత్మగాంధీ కలలుకన్నారు. ఈ రోజుకీ భారతదేశం గాంధీజీ ఆశించిన స్వావలంభనను సాధించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంది. నేడు గాంధీ జయంతి సందర్భంగా, డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమల సామర్థ్యాన్ని గుర్తించాల్సిన అవసరం ఎంతో ఉంది. దీంతోపాటు ప్రజలు డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమకు ప్రాధాన్యతనిస్తూ తమ సొంత ఆలోచనలతో వ్యాపారాలు ప్రారంభించి, ఆర్థిక స్వయం ప్రతిపత్తిని సాధించాలి.ఇటీవలే విడుదలైన నివేదిక ప్రకారం, భారతదేశ ప్రత్యక్ష విక్రయ పరిశ్రమ వార్షిక అమ్మకాలలో రూ. 19,000 కోట్లు దాటింది. 2021-22 సంవత్సరానికి దీని విలువ 5-3 శాతం వద్ధి చెందింది. ఈ పరిశ్రమ దాదాపు 6 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తుంది. మహమ్మారి సమయంలో ఈ సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రత్యామ్నాయ ఆధాయంగా ఎన్నో కుటుంబాలకు చేయూతనిచ్చింది. గ్లోబల్ హెల్త్ అండ్ వెల్నెస్ కంపెనీ హెర్బా లైఫ్ 1999లో భారతదేశంలోకి అడుగుపెట్టిన తర్వాత, ఎంతో మందికి వ్యక్తిగతంగా పార్ట్ టైమ్ సప్లిమెంటరీ ఆదాయం, ఫుల్ టైమ్ ఆదాయాన్ని అందించే మార్గాలను సుగుమం చేసింది.భారతదేశంలో డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమల బలోపేతంలో హెర్బాలైఫ్ ప్రాముఖ్యతను వివరిస్తూ హెర్బాలైఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ ఖన్నా మాట్లాడంతతు ''స్వావలంభన సాధించే దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నానికి హెర్బాలైఫ్ కట్టుబడి ఉంటుందని వ్యాపారస్తుల సాధికారతకు కృషి చేస్తుందన్నారు. కనీస పెట్టుబడితోనే ఎవరైనా హెర్బాలైఫ్ పంపిణీదారుడుగా మారొచ్చు లేదా సొంత వ్యాపారాన్ని కూడా స్థాపించుకోవచ్చుధనని తెలిపారు. ప్రతీ పంపిణీదారుడికి హెర్బాలైఫ్ పారదర్శక రక్షణను కల్పిస్తుంది. ఈ దక్పథంతో మిలియన్ల వ్యాపారస్థులను, శ్రామికశక్తిని హెర్బాలైఫ్ తయారుచేసింది. దీని ద్వారా ప్రజల ఆరోగ్యం, వారి జీవితాలకు భరోసా కల్పిస్తుందన్నారు డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమ మహిళా సాధికారతపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు.

7 వ తేదీ లోపు రంగస్థల కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి

- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ టి.విజయకుమార్ రెడ్డి

కర్నూలు, అక్టోబర్ 02, (మనం న్యూస్):జిల్లాలోని రంగస్థల కళాకారులు గుర్తింపు కార్డుల కోసం ఈ నెల 7వ తేదీలోపల దరఖాస్తులను సమర్పించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కర్నూలు కార్యాలయంలో సమర్పించా లని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి. విజయకుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని కళాకారులకు కొత్తగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని ప్రభు త్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కతిక శాఖ కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అర్హులైన రంగస్థల కళాకారులు కొత్త గుర్తింపు కార్డులను పొందుటకు కమిషనర్ వారు సూచించిన ప్రొఫార్మా ప్రకారం 1) జెండర్ 2) బ్లడ్ గ్రూపు 3) తండ్రి పేరు 4) పుట్టిన తేదీ 5) చిరునామా 6) జిల్లా 7) కళా రూపం 8) అనుభవం (సం??లు) 9)మొబైల్ నెంబర్ 10) ఆధార్ నెంబర్ ఇ-మెయిల్ అడ్రస్ మొదలైన వివరాలను తెలుపుతు సంబంధిత ఆధారాల నకలు ప్రతులను జతచేసి దరఖాస్తులను అక్టోబర్ 7వ తేదీ సాయంత్రం లోపు ''జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయం, కర్నూలు వారికి సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు. కళాకారుల వివరాలను మరియు జాబితాలను నిర్దేశిత ప్రొఫార్మాలో రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కతిక శాఖ కార్యాలయానికి అక్టోబర్ 9లోగా పంపవలసింది ఉంటుందని ఆయన తెలిపారు. అర్హత కలిగిన కళాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కమీషనర్ విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు.

శ్రీ మఠంలో చిత్రపుర మఠం పీఠాధిపతి శ్రీ విధ్యేంద్ర తీర్థులు

మంత్రాలయం, అక్టోబర్ 02, (మనం న్యూస్) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం చిత్రపురి మఠం పీఠాధిపతి శ్రీ విధ్యేంద్ర తీర్థులు సోమవారం సాయంత్రం మంత్రాలయం వచ్చారు. వారికి మఠం అధికారులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు సగౌరవంగా ఫల పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో పండిత కేసరి రాజా యస్ గిరియాచార్యులు, మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, ధార్మిక ఇంచార్జి శ్రీ జి శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్డి జయ తీర్థాచార్ తదితర మఠం పండితులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ చూపిన అడుగుజాడల్లో యువత నడవాలి..!

- ఏపీజేఎఫ్‌రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఎస్టీ ఎస్సి బిసి మైనార్టీ హక్కుల వేదిక నాయకులు కేఎండి ఫరూక్ వెల్లడి

ఎమ్మిగనూరు, అక్టోబర్ 02, మనం న్యూస్: భారతదేశానికి స్వాతంత్రం తేవడంలో ప్రధాన భూమిక పోషించిన జాతిపితమహాత్మా గాంధీ చూపిన అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని ఏపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రజా ఎక్స్ప్రెస్ న్యూస్, మన టీవీ ఎండి మహన్ న్యూస్ పత్రిక సంస్థల చైర్మన్ కేఎండి ఫారక్ వెల్లడించారు. మహాత్మా గాంధీ జన్మదిన పురస్కరించుకొని ఆయన ఎందరో పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియా ప్రతినిధులు పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెల్ల దొరల బ్రిటీష్ సామ్రాజ్యాన్ని వారి బానిసత్వం నుండి దేశానికి స్వాతంత్రాన్ని తీసుకురావడంలో జాతిపిత మహాత్మా గాంధీ ప్రముఖ పాత్ర పోషించారని మరి ముఖ్యంగా ఆయన చూపిన అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకొని ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలిపారు అంతేకాకుండా రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవా సౌభ్రాత్రుత్వం వాక్ స్వాతంత్రం తదితర కల్పించిన హక్కులను ముఖ్యంగా రాజ్యాంగం కల్పించిన ప్రతి అంశాన్ని ప్రతి దేశంలోని ప్రతి పౌరుడు వెనకడుగు వేయకుండా వినియోగించుకోవాలని అప్పుడే దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్ముడికి ఘనమైన నివాళి అర్పించిన వారం అవుతామని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో విభజించు పాలించు అన్న విధానాన్ని పాలకులు అవలంబిస్తున్నారని అలాంటి విధానానికి ప్రతి ఒక్కరూ స్వస్తి పలకాలని ఇందుకు ముఖ్యంగా యువత నడుము బిగించాలని సూచించారు గాంధీజీ కలలో గన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించే విధంగా ప్రతి పౌరుడు ముందుకు అడుగు వేయాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సాధన కమిటీ నాయకులు గుడెకల్ దేవదాస్. ఎరుకల ఈరన్న సైపుల్ల సోహెల్. అఫ్రిది. నూర్ మహమ్మద్. మహాత్మా రాజేష్. రాజు. పులి రామన్న జీలాని. కోడిగంటి వీరేష్ ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్ కోట్ ఖదీర్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, అక్టోబర్ 02, మనం న్యూస్: ఖైదీలు సత్ప్రవర్తన తో నడుచుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సూచించారుసోమవారం పంచలింగాల గ్రామ సమీపంలోని జిల్లా కారాగారం నందు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను వేసి జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు, అడిషనల్ ఎస్పీ టి సర్కార్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖైదీల సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజుననే ఖైదీల సంక్షేమ దినోత్సవం కూడ జరుపుకుంటున్నామన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింస, శాంతి బాటలో నడిచి దేశానికి స్వాతంత్రం తీసుకొని వచ్చారని అన్నారు. ఖైదీలందరూ సత్ ప్రవర్తన తో నడుచుకోవాలన్నారు జైలు ప్రాంతం ఆహ్లాదకరమైన ప్రదేశంలో ఉందని, ఇటువంటి ప్రదేశాల్లో అధికారులుగా విధులు నిర్వర్తించడానికి రావాలి గాని ఖైదీగా జైలుకు రాకూడదన్నారు. ఖైదీలు ఇక్కడి నుండి విడుదలైన తర్వాత నేర ప్రవర్తనను మనసులో నుండి తీసివేసి బాధ్యత గల పౌరుడిగా ఉండాలని, మరల జైలుకు రాకుండ చూసుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు మాట్లాడుతూ సమాజంలో తనకోసం తాను జీవించకుండా ప్రజల కోసం జీవించే వారికి మరణమే లేదన్నారు. వారు ప్రజల్లో శాశ్వతంగా నిలిచిపోతారని అందుకు నిదర్శనం జాతిపిత మహాత్మా గాంధీని గారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ దగ్గర ఆయుధం కంటే ఎక్కువ విలువైన అహింస అనే ఆయుధం ఉందని వారు ఎప్పుడూ సత్యాన్నే పలుకుతూ ముందుకు సాగే వ్యక్తి అన్నారు. ప్రతి మనిషి నేరం చేయాలనే ఆలోచన మనసు నుండి తీసివేసి స్వేచ్ఛగా బ్రతకాలని ఖైదీలకు సూచించారు. తప్పు చేసిన వారిని కుటుంబము, సమాజం కూడా క్షమించదన్నారు. ఒక్కసారి జైలుకు వచ్చిన వ్యక్తి మళ్లీ జైలుకు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ మధ్యకాలంలో దాదాపుగా 40 మంది ఖైదీలు మత్తు పదార్థాలను విక్రయించడం, సేవించడం వల్ల శిక్ష అనుభవిస్తున్నారని, మత్తు పదార్థాలను ఎవరు విక్రయించరాదు, సేవించరాదన్నారు. ప్రతి మనిషి క్రమశిక్షణతో బ్రతికే అలవాటును అలవర్చుకోవాలన్నారు. యువత జైలుకు వస్తే వారి కుటుంబం ఇబ్బందులు పడుతుందని కావున యువత మంచి మార్గంలో నడవాలని ఖైదీలకు సూచించారు.

కుట్టు మిషన్ల పంపిణీ

పత్తికొండ, అక్టోబర్ 02, మనం న్యూస్: పోచి మిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని పోచి మిరెడ్డి సేవాదళ్ నందు 90 రోజుల కుట్టు శిక్షణ అనంతరం ఉత్తీర్ణులైన 45 మంది మహిళలకు పోచిమిరెడ్డి మురళీధర్ రెడ్డి ఉచి తంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసారు సోమ వారం అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భం గా పత్తికొండ నాలుగు స్తంభాల కూడలిలోని గాంధీ విగ్రహానికి పోచిమిరెడ్డి రెడ్డి మురళీధర్ రెడ్డి,కొత్తపేట ఆర్యవైశ్య సంఘం, పాత పేట ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనం తరం కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండప ము నందు కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న 45 ఉంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ కొత్తపేట ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఈర్ల దిన్నె రమేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఇల్లూరి రాధాకష్ణ,చిట్టెం వీరన్న ట్రెజరర్,పాతపేట ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ చిత్రాల మధు కొత్తపేట ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రెసి డెంట్ శ్రీమతి ఈర్లదిన్నె మమత వైస్ ప్రెసి డెంట్ శ్రీమతి చిట్టెం భార్గవి, ఎంపీటీసీలు అనిత, దేవరగట్టు లక్ష్మి, సరోజ, వార్డు మెంబర్లు బోడా సావిత్రి, లైట్ నాగరాజు, మాజీ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కే. కోటేశ్వర రావు, కె. గోవిందరాజు, బారిక బసన్న మాజీ ఎంపీటీసీ గణపతి, చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, పులికొండ రామానాయుడు మరియు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

- నియోజకవర్గంలో 4 వేల మందికి ఇళ్ల నిర్మాణం
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రారంభం

ఖమ్మం, అక్టోబర్ 02, (మనం బ్యూరో): పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తున్నామని, గృహలక్ష్మి కింద 4 వేల మందికి ఇళ్లు ఇవ్వనున్నామని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. తొలుత ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 15, 27, 28వ డివిజన్లలో రూ. 16.90 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా 15వ డివిజన్ అల్లీపురంలో రూ.9.89 కోట్లతో నిర్మించిన 168 డబుల్ బెడ్ రూం ఇళ్ల, రూ. 2 కోట్ల ఎస్ఎఫ్సి నిధులతో నిర్మించిన అధునాతన వైకుంఠధామం, రూ.1.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 ఓఠి విద్యుత్ సబ్ స్టేషన్‌లను

మంత్రి ప్రారంభించారు. రూ.90లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను ఆయన ప్రారంభించారు. పుట్టకోటలో రూ.50లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు, 27వ డివిజన్‌లో రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు, 28వ డివిజన్‌లో రూ.35 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు కూడా ఆత్మగౌరవంతో బతకాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగానే రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వమే కట్టించి, పేదలకు పంపిణీ చేస్తున్నదని అన్నారు. పైసా ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి నిరుపేదలను కొత్తింట్లోకి పంపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఏదో ఓ ఇంటికి ఇంత డబ్బు, మెటీరియల్ ఇచ్చి చేతులు దులుపుకోకుండా, ప్రభుత్వం పేదల ఆత్మగౌరవం పెంచే విధంగా ప్రభుత్వ స్థలంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించిందన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన లబ్ధదారులను ఎంపిక చేసి వారికి ఇస్తున్నామని ఆయన తెలిపారు. లబ్ధిదారులతో కలిసి ఇండ్ల ప్రవేశం చేయడం, పాలు పొంగించడం అనందంగా ఉందన్నారు. ప్రభుత్వం బలహీన వర్గాలకు అండగా ఉన్నదని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తున్నదన్నారు. దీనికి అదనంగా సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో 3వేల మందికి గృహలక్ష్మి మంజూరు కాగా, మరో వెయ్యి మందికి కూడా పథకం వర్తింపజేసి, మొత్తం నాలుగు వేల మందికి మంజూరు పత్రాలు అందజేశామని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తుందని, తద్వారా రైతులు వేసిన పంటలు సమృద్ధిగా పండి అధిక దిగుబడులు వచ్చి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని మంత్రి తెలిపారు. ఖమ్మంలో నలు దిక్కుల అభివృద్ధి చేసుకున్నామని, కార్పొరేషన్‌లోని ప్రతి డివిజన్‌లో దాదాపు రూ. 13 కోట్లకుపైగా కేవలం రోడ్లు, సీసీ డ్రెయిన్లు ఇతర మౌలిక సదుపాయాల కోసమే నిధులు మంజూరు చేసి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో అల్లిపురం ప్రాంత చిరకాల కోరిక నెరవేరిందన్నారు. లో వోల్టేజ్, విద్యుత్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానిక డివిజన్‌లోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు. అంతిమ సంస్కారం ఘనంగా ఉండాలని రూ. 2 కోట్లతో అన్ని వసతులతో వైకుంఠదామం నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్‌లు రావూరి కరుణ సైదు బాబు, పగడాల శ్రీవిద్య, గజ్జెల లక్ష్మీ వెంకన్న, విద్యుత్ ఎస్ఈ సురేందర్, ఆర్ అండ్ బి ఈఈ శ్యాం ప్రసాద్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, తహశీల్దార్ సిహెచ్. స్వామి, ఎఫ్ ఎస్సీ ఎస్ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

మిమిక్రీ కళాకారుడు దయాకర్ స్వామికి డాక్టరేట్

- 15 రాష్ట్రీయ, 3 జాతీయ అవార్డులు

ఖమ్మం, అక్టోబర్ 02, (మనం న్యూస్) : ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆపిల్ ఎమోషన్ హోసూరు యూనివర్సిటీ వారు తమిళనాడు ప్రభుత్వము నుండి డాక్టరేట్ అవార్డును అందజేశారని మిమిక్రీ కళాకారుడు డాక్టర్ దామెర దయాకర్ స్వామి తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో ఇష్టంగా స్వయంగా సాధన చేసి మిమిక్రీ కళను ప్రప్రదమంగా 10వ తరగతిలో ప్రారంభించి ఉపాధ్యాయుల ద్వారా ప్రోత్సాహాన్నీ, మన్ననలను పొందానని తెలిపారు. డాక్టర్ వేణుమాధవ్ చేస్తున్న మిమిక్రీని చూస్తూ. స్వీయ సాధనచేసి రాష్ట్రస్థాయిలో 15 అవార్డులు, జాతీయస్థాయిలో మూడు అవార్డులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. గత 30 సంవత్సరాలుగా మిమిక్రీ కళకు పూర్తిస్థాయి సమయం కేటాయించి ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలను సైతం పక్కనపెట్టి మిమిక్రీని సాధన చేశానని తెలిపారు. కానీ నేడు కళాకారులకు ప్రోత్సాహం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులకు ఉన్నత స్థాయిలో గుర్తింపు రావడంలేదని, ప్రతిభగల కళాకారులను గుర్తించి ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో భోగాగిరి, వనం అప్పాజీ, వడ్డే రామారావు పాల్గొన్నారు.

గాంధీజీ భావాలు ఎందరికో స్ఫూర్తి

- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

ఖమ్మం, అక్టోబర్ 02, (మనం బ్యూరో): గాంధీజీ ఆలోచనలు. భావాలు. సిద్ధాంతాలు ఎందరికో స్ఫూర్తి అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చెర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తన సిద్ధాంత బలంతో రవి ఆస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించి దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చారన్నారు. ఆయన పోరాట పంథా వినూత్నమైనదని కొనియాడారు. అహింస అనే ఆయుధంతో సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటి పోరాట రూపాలతో ఆయన యుద్ధం చేశారన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను మరోసారి గుర్తుచేసుకోవలసిన అవసరం ఉందన్నారు. అదే విధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు నివాళ్లు అర్పించారు.

పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

- పారా సాయి ఉదయ్ కిరణ్ యూత్ సభ్యులు

ఖమ్మం, అక్టోబర్ 02, (మనం న్యూస్) : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ఖమ్మం నగరానికి చెందిన పారా సాయిఉదయ్ కిరణ్ తో పాటు అతని యూత్ సభ్యులు సుమారు 200 మంది పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి వారిని పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ యువతకు ప్రాధాన్యత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకునికి ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన అనతి కాలంలోనే బ్యాక్ లాగ్ పోస్టులన్నింటిని భర్తీ చేస్తామన్నారు. పార్టీలో చేరిన పారా సాయిఉదయ్ కిరణ్ తో పాటు అతని అనుచరులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా యువకులందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యూత్ సభ్యులు పొంగులేటిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.

జాతిపితకు మంత్రి పువ్వాడ ఘన నివాళి

ఖమ్మం, అక్టోబర్ 02 (మనం బ్యూరో): భారత జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం త్రీ టౌన్ గాంధీ చౌక్ నందు గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజల స్వేచ్ఛా వాయువుల కోసం గాంధీజీ చేసిన అలుపెరగని పోరాటం ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నారు. అహింసా మార్గంలో దేన్నైనా జయించవచ్చని నిరూపించిన గాంధేయ మార్గంలోనే కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య కాంక్షకు అనుగుణంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతోందని, మహాత్ముడి ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా పల్లెలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తున్నామని మంత్రి అన్నారు. వారు చూపిన మార్గంలో పయనించి, దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, పాల్గొన్నారు.

వైరాలో మదన్‌లాల్‌ను గెలిపించాలి

- బిఆర్ఎస్ శ్రేణులకు ఎంపీ నామ పిలుపు

వైరా, అక్టోబర్ 02, (మనం న్యూస్): త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను గెలిపించాలని ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైరా మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కమ్మ వారి కళ్యాణ మండపం లో సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ,వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా రింగ్ రోడ్డు వద్ద బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి భారీ ర్యాలీతో కమ్మ వారి కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎంపీ నామ నాగేశ్వరరావుకు, విలాసాగరం మౌనిక, పసుపులేటి దుర్గా, గుడిమేట్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు హరతి తో స్వాగతం పలికి నుదుటిన కుంకుమ దిద్దారు. ఈ సందర్భంగా ఎంపీ నామా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. దశాబ్దాల కాలంగా వెనకబడిన తెలంగాణ ప్రాంతాన్ని హరిత తెలంగాణగా మార్చారని, లక్షల కోట్లతో ప్రాజెక్టులు నిర్మించి రైతుల కళ్ళల్లో వెలుగులు నింపారని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ ను దేశంలోనే ఆదర్శంగా నిలిపారన్నారు. కొన్ని జాతీయ పార్టీలు గ్యారంటీ పథకాల పేరుతో ప్రజల్ని మోసం చేసేందుకు వస్తున్నాయని, వాటి మాటలు నమ్మవద్దని, ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గ్యారంటీ లేని పార్టీ లకు బుద్ధి చెప్పాలని అన్నారు. బాణోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన సర్వే ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు టికెట్ ఇచ్చారని, ఈ నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, నా బావగారైన ఎ

మ్మెల్యే రాముల నాయక్ శ్రీకృష్ణుడు లాంటివాడని, నేను అర్జునుడిగా ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో ఇద్దరం ప్రజల కోసం పని చేస్తామని, నేను ఎప్పటికీ ముక్కు సూటిగానే మాట్లాడతానని, కొందరికి నచ్చకపోవచ్చు నిజాలను నిర్భయంగా మాట్లాడతానని, తనను ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం పార్టీ కోసం పని చేస్తానని అన్నారు. మదన్ లాల్ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వరరావు,వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, జడ్పీటీసీ నంబరి కనకదుర్గా, ఎంపీపీ పావని, మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు ,మునిసిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, మాదినేని ప్రసాద్, కొత్తాపార్టీ వెంకటేశ్వరరావు, దొంతేబోయన వెంకటేశ్వర్లు,కౌన్సిలర్‌లూ వనమా విశ్వేశ్వరావు, డాక్టర్ కొటయ్య, మారికంటి డెడి కుమారి, మాదినేని సునీత ప్రసాద్, ఎదునురి పద్మజా, దారెల్లి పవిత్ర కుమారి, వనమా చిన్ని, డాక్టర్ పెరుమళ్ళ క్రిష్ణా మూర్తి, ఎదునురి శ్రీనివాస్ రావు, మరికంటి శివ, అదురి ప్రేమ్ కుమార్, దొంతేబోయన గోపి, దేవ రాజు పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ పాత్ర గొప్పది

- డా.కావ్యచంద్ యలమూడి కావ్య హాస్పిటల్స్

ఖమ్మం, అక్టోబర్ 02, (మనం న్యూస్): ఖమ్మంలో స్టేషన్ రోడ్‌లో కావ్య హాస్పిటల్స్‌లో సోమవారం పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్‌లో గాలా గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతిని పురస్కరించుకొని డా.కావ్యచంద్ యలమూడి, రవీందర్ యలమూడి, మహాత్మా గాంధీ ఫౌండేషన్ చైర్మన్ పులిపాటి ప్రసాద్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని, వారి త్యాగం మరువలేనిదని శాంతి, అహింస అనే మార్గంను ఎంచుకొని దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమందిని భాగస్వామ్యం చేసి పోరాటం చేశారని గుర్తు చేశారు. గాంధీ చేసిన పోరాట త్యాగ ఫలితం

మూలంగానే జాతిపితగా పేరుపొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి, సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

హస్తం సత్తా చాటి... గులాబీ పార్టీని తుంచేద్దాం...!

- కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కలిసి పని చేద్దాం
- పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- రూరల్ మండల ముఖ్యనాయకులతో ఆత్మీయ సమావేశం

ఖమ్మంరూరల్, అక్టోబర్ 02, (మనం న్యూస్) : హస్తం సత్తా చాటి. గులాబీ పార్టీని తుంచేద్దామని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి, మద్దులపల్లి, తల్లంపాడు, కొండాపురం, చింతపల్లి, వెంకటగిరి తదితర గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ముఖ్యనాయకులతో ఆత్మీయ సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాత, కొత్త కాంగ్రెస్ అనే తేడా ఉండొద్దని మనమందరం కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కలిసి పనిచేద్దామన్నారు. బీఆర్ఎస్ ఓటమే మనందరి అంతిమ లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కానుకగా ఇవ్వాలన్నారు. అభ్యర్థి ఎవరైనా వారి గెలుపునకు మనం కృషి చేయాలని ఆ దిశగా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుదామని పేర్కొన్నారు. తమ్మినేని నవీన్, నల్లపునేని అప్పారావు, యలసాని శివా రెడ్డి, శ్రీనివాస్, భైరు హరినాథ్ బాబు, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని తదితర ముఖ్యనాయకులను కలిశారు. ఈ పర్యటనలో ప్రసాద్ రెడ్డి వెంట పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ఏనుగు వెంకట్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు మురళి, కర్లపూడి భద్రకాళి తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ లక్ష్యాలను ఐక్యంగా రక్షించుకోవాలి

- బిజెపి విధానాలతో సామాజిక న్యాయం సమాధి
- కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

ఖమ్మం, అక్టోబర్ 02, (మనం న్యూస్) : దేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి మనుస్మృతిని తిరిగి ప్రవేశపెట్టడానికి ఆర్ఎస్ఎస్ కనుసన్నలలోని బిజెపి సర్కార్ ప్రయత్నిస్తుందని ఆ కుట్రలను ప్రతిఘటించి రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్, జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పాత బస్టాండ్ ఎదురుగా చర్మకారుల అడ్డాలోని కెవిపిఎస్ స్థూపం వద్ద, మరియు త్రీ టౌన్ ప్రాంతంలో పంపింగ్ వెల్ రోడ్‌లోని మూడు బొమ్మల సెంటర్ లో గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ 25వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా కెవిపిఎస్ జెండాలను వారు ఎగురవేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీల చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలలో మనోహర్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం 1998 అక్టోబర్ 02న కెవిపిఎస్ ఓ చారిత్రక అవసరంగా ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కులవివక్ష, అంటరానితనంపై వేలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి దశల వారి పోరాటాలు నిర్మించి జస్టిస్ పున్నయ్య సారథ్యంలోని ఎస్సీఎస్టీ కమిషన్‌ను సాధించిందన్నారు. దళిత గిరిజనులు 30 శాతం వరకు ఉండగా కేవలం 4 శాతం మాత్రమే నిధులు కేటాయిస్తున్న తరుణంలో 2004 నుండి 2013 వరకు దశల వారి పోరాటాలు, 2011లో జిల్లావ్యాప్తంగా ఆనాటి సంఘం జిల్లా గౌరాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం గారి నాయకత్వంలో 30 మంది బృందంతో జిల్లా మొత్తం 76 రోజులపాటు సామాజిక చైతన్య సైకిల్ యాత్ర 2600 కి.మీ లు, 623 గ్రామాల్లో పర్యటించి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో దళిత గిరిజనులకు నిధులు సమకూర్చే విధంగా ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కెవిపిఎస్ పోరాడి సాధించిందన్నారు. దళితుల శవాలను పూడ్చుకోవటానికి స్థలం లేనప్పుడు శవపేటికలతో దశల వారి ఉద్యమం చేసి ప్రతి దళిత వాడకు రెండెకరాల ప్రభుత్వ భూమి స్మశాన స్థలం కోసం కేటాయించే విధంగా జీవో నెంబర్ 1235ను సాధించిందన్నారు. దళితులకు 101 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని జీవో నెంబర్ 342 ను కెవిపిఎస్ పోరాడి సాధించిందన్నారు. కులాంతర వివాహాల ప్రోత్సాహానికి జీవో నెంబర్ 12 ప్రకారం 2.50లక్షల రూ. లు చెల్లించే విధంగా కేవీపీఎస్ పోరాడిందన్నారు. రాష్ట్రంలో జరిగిన కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ సమరశీలంగా పోరాడిందన్నారు.కేంద్రంలో బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై 300 రెట్లు దాడులు పెరిగాయన్నారు గోరక్షక దళాల పేరిట ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ శక్తులు పలుచోట్ల దళితులను హత్యగావించిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన నిధులు రాకుండా నీతి అయోగ్ అనే ముసుగును ధరించిందన్నారు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి 2018లో బిజెపి సర్కారు పలుకుట్రలు చేసిందన్నారు. ప్రజాగ్రహంతో ప్రతిఘటించడం వల్ల బిజెపి తోక ముడిచిందన్నారు. నేడు రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి ఆర్ఎస్ఎస్ కుట్ర పన్ని ప్రాచీన భారత రాజ్యాంగం మనుస్మృతిని తీసుకొచ్చి ప్రజలను మధ్యయుగాల కాలంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా అమ్మడం ద్వారా రిజర్వేషన్లు రద్దు కాబడి సామాజిక న్యాయం సమాధిచేయబడుతుందన్నారుబిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపైన దాడులు రోజురోజుకి పెరుగుతున్నాయని వీటిని అరికట్టకుండా వీటిని ప్రోత్సహించే సిద్ధాంత భూమిక బిజెపి విధానంలోనే ఉందన్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు సామాజిక న్యాయాన్ని రక్షించుకోవాల్సిన అవసరం నేటితరంపైన ఉందన్నారు.ఈ ఆవిర్భావ వేడుకల్లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, సంఘం టూ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు నకరికంటి చిరంజీవి, బోట్ల సాగర్, త్రీ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు పోతురాజు జార్జి, మాగి భద్రయ్య, నాయకులు గోరెముచ్చు శాంతయ్య, ఏ. వీరస్వామి, ఎస్.బాలరాజు, తిర్మల్ రావు, నాని తదితరులు పాల్గొన్నారు.

400 మీటర్ల హర్డిల్స్‌లో అదరగొట్టిన విత్య..
పీటీ ఉష రికార్డు సమం

హాంగ్జౌ: చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ విత్య రామ్‌రాజ్ (25) అదరగొట్టింది. సోమవారం జరిగిన 400 మీటర్ల హర్డిల్స్ క్వాలిఫైడ్ రౌండ్స్‌లో 55.42 సెకన్లటైమింగ్‌తో రేసును పూర్తి చేసింది. దాంతో అత్యంత వేగంగా ఈ రేసు పూర్తి చేసిన భారత మహిళగా పీటీ ఉష రికార్డును సమం చేసింది. దాంతోపాటు ఈ ఆసియా క్రీడల్లో ఫైనల్స్‌కు విత్య రామ్‌రాజ్ అర్హత సాధించింది. మహిళల 400 మీటర్ల హర్డిల్స్లో అత్యంత వేగంగా పరుగెత్తిన భారత మహిళగా ఇప్పటి వరకు పీటీ ఉష పేరిట రికార్డు ఉంది. 1984లో జరిగిన ఒలింపిక్స్‌లో పీటీ ఉష 55.42 సెకన్ల టైమింగ్‌తో 400 మీటర్ల హర్డిల్స్ రేసు పూర్తి చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అప్పటి నుంచి దాదాపు 39 ఏళ్లుగా చెక్కు చెదరకుండా ఉన్న ఈ రికార్డును ఇప్పుడు విత్య రామ్‌రాజ్ సమం చేసింది.

మహిళల టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో కాంస్యం

హాంగ్జౌ: చైనాలో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత్ పతకాల పండిస్తోంది. గతంలో కంటే ఈ ఏషియాడ్లో భారత క్రీడా కారులు మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నారు. దాంతో ఇప్పవరకు భారత్ ఖాతాలో ఈ ఏషియాడ్ పతకాల సంఖ్య 52కు చేరింది. అందులో 13 స్వర్ణాలు, 20 రజతాలు, 19 కాంస్యాలు ఉన్నాయి. తాజాగా మహిళల టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో సుతీర్థ ముఖర్జి, ఐహిక ముఖర్జిలతో కూడిన ఇండియన్ టీమ్ కాంస్య పతకం సాధించింది. ఆసియా క్రీడల చరిత్రలో మహిళల టీటీ డబుల్స్లో భారత్కు కాంస్య పతకం రావడం ఇదే తొలిసారి. సోమవారం ఉదయం జరిగిన సెమీఫైనల్లో ఉత్తర కొరియాకు చెందిన చా సుయోంగ్, పాక్ సుగ్యోంగ్ జోడి చేతిలో భారత్ పరాజయం పాలై కాంస్యంతో సరిపెట్టుకుంది.

స్టీపుల్ చేజ్‌లో భారత్‌కు ఒకే రోజు మూడు పతకాలు..

మెన్స్ 3000 మీటర్స్‌లో అవినాష్‌కు గోల్డ్

హాంగ్జౌ: చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్కు పతకాల జోరు కొనసాగుతూనే ఉంది. సోమవారం 3000 మీటర్ల స్టీపుల్ చేజ్ విభాగంలో భారత్కు మూడు పతకాలు దక్కాయి. మెన్స్ 3000 మీటర్స్ స్టీపుల్ చేజ్లో అవినాష్ సాబిల్ బంగారు పతకం సాధించి చరిత్ర సృష్టించాడు. ఎందుకంటే పురుషుల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్ విభాగంలో బంగారు పతకం నెగ్గిన తొలి వ్యక్తిగా అవినాష్ రికార్డుల్లోకి ఎక్కాడు. అవినాష్ 8 నిమిషాల 19.50 సెకన్లలో రేసు పూర్తి చేసి 2018 ఆసియా క్రీడల్లో ఇరాన్కు చెందిన హుస్సేన్ కిహాని నమోదు చేసిన 8 నిమిషాల 22.79 సెకన్ల రికార్డును బద్దలు కొట్టాడు. కాగా, మహిళల 3000 మీటర్ల స్టీపుల్చేజ్ ఈవెంట్లో 13 ఏళ్ల క్రితం జరిగిన 2010 ఆసియా క్రీడల్లో సుధా సింగ్ గోల్ మెడల్ సాధించింది. ఆ తర్వాత ఈ విభాగంలో ఇదే తొలి గోల్డ్ మెడల్. ఇదిలావుంటే మహళల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్ ఈవెంట్లో బంగారు పతకం చేజారి పోయింది కానీ రజత, కాంస్య పతకాలు భారత్కే దక్కాయి. బహ్రెయిన్‌కు చెందిన విన్సెడ్ యావి 9 నిమిషాల 18.28 సెకన్లలో రేసును పూర్తి చేసి గోల్ మెడల్ ఎగరేసుకు పోగా, భారత్‌కు చెందిన పారుల్ చౌదరి 9 నిమిషాల 27.63 సెకన్ల టైమింగ్‌తో రజతం, ప్రీతి 9 నిమిషాల 43.22 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం దక్కించుకున్నారు.

హాకీ సెమీ ఫైనల్స్‌కి భారత పురుషుల జట్టు..

ఆఖరి లీగ్‌లో 12-0 తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

హాంగ్జౌ: చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతున్నది. పూల్-ఎ లో జరిగిన అన్ని లీగ్ మ్యాచ్లలో భారత్ భారీ గోల్స్ తేడాతో ఘన విజయాలు నమోదు చేసింది. సోమవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్లో కూడా బంగ్లాదేశ్‌పై 12-0 తేడాతో భారత్ ఏకపక్ష విజయం సాధించింది. దాంతో పూల్-ఎ నుంచి టేబుల్ టాపర్గా భారత హాకీ జట్టు సెమీఫైనల్స్‌లో ప్రవేశించింది. సెమీస్లో గెలిస్తే భారత్కు రజత పతకం ఖాయం కానుంది. ఫైనల్లోనూ విజయం సాధిస్తే హాకీ గోల్ మెడల్ భారత్ సొంతం కానుంది. కాగా, పూల్-ఎలో ఇప్పటి వరకు జరిగిన ఐదు లీగ్ మ్యాచ్లలో భారత్ ఏకంగా 58 గోల్స్ సాధించింది.

ఆసియా క్రీడల్లో మెరిసిన అన్నీ సోజాన్..
మహిళల లాంగ్ జంప్‌లో రజతం

హాంగ్జౌ: ఆసియా క్రీడల్లో మరో పతకం భారత్ ఖాతాలో చేరింది. మహిళల లాంగ్ జంప్ విభాగం ఫైనల్లో భారత అథ్లెట్ అన్నీ సింగ్ 6.63 మీటర్ల దూరం లంఘించడం ద్వారా రెండో స్థానంలో నిలిచి రజత పతకం నెగ్గింది. ఈ విభాగంలో బంగారు పతకం గెలుచుకున్న చైనా అథ్లెట్ క్సియాంగ్ షికి కంటే కేవలం 0.10 మీటర్లు మాత్రమే అన్నీ వెనుకబడింది. క్సియాంగ్ 6.73 మీటర్ల దూరం దునికి అగ్ర స్థానం దక్కించుకుంది. ఇక ఇదే ఈవెంట్లో పోటీ పడిన భారత మరో అథ్లెట్ సింగ్ శైలి 6.48 మీటర్ల దూరం దునికి ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. ఆమె తన కెరీర్ బెస్ట్ కంటే కూడా తక్కువ దూరం లంఘించి నిరాశపర్చింది. కాగా, ఇవాళ భారత్ ఖాతాలో పతకాలు భారీగానే చేరాయి. స్టీపుల్ చేజ్లో ఒక గోల్డ్, ఒక రజతం, ఒక కాంస్యం, హెప్టాథ్లాన్లో కాంస్యం, 4స400 మీటర్స్ రిలేలో కాంస్యం, లాంగ్ జంప్లో రజతం దక్కాయి. మొత్తం పతకాల సంఖ్య 50 దాటింది. పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో ఉంది.

మనం సినిమా
manamcinema

తలైవా 170లో వెంకీ భామ..

తలైవా 170 తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న తాజా చిత్రాల్లో ఒకటి తలైవా 170. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్నాడు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ కీలక పాత్రలో నటిస్తోంది. టీంలోకి ఆమెకు స్వాగతం పలుకుతున్నట్టు తెలియ జేస్తూ ఇప్పటికే ఓ అప్డేట్ అందించారు మేకర్స్. దుషారా విజయన్ ఇందులో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టారు. మేకర్స్ తాజాగా ఈ మూవీలో నటించే మరో భామకు సంబంధించిన వార్త అందించారు. వెంకటేశ్ టైటిల్ రోల్లో నటించిన గురు ఫేం రితికా సింగ్ ఈ చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. రితికా సింగ్‌ను టీంలోకి స్వాగతం పలుకుతూ లైకా ప్రొడక్షన్స్ టీం రిలీజ్ చేసిన తాజా అప్డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. తలైవా 170 2024లో థియేటర్లలో సందడి చేయనుంది.

ఈ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమి తాబ్ బచ్చన్, మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్, కోలీవుడ్ బ్యూటీ మంజు వారియర్ కీ రోల్స్‌లో నటించబోతున్నారని వార్తలు వస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. జైభీమ్ లాంటి సామాజిక సందేశాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జ్ఞానవేళ్ మరి సూపర్ స్టార్ రజినీకాంత్‌ను సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఐశ్వర్య రజినీ కాంత్ దర్శకత్వంలో లాల్‌సలామ్‌లో కూడా నటిస్తున్నాడు తలైవా. ఈ మూవీ పొంగళ్ 2024 కానుకగా విడుదల కానుంది. రజినీకాంత్ మరోవైపు తలైవా 171కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించ బోతున్నాడు.

బాలయ్యకి జోడీగా మీనాక్షి చౌదరి ?

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్లో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం షూటింగ్ డిసెంబర్‌లో ప్రారంభం కానుందని టాక్ నడుస్తోంది. ఐతే, ఈ సినిమాలో నటించే హీరోయిన్‌పై తాజాగా ఓ రూమర్ వినిపిస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి ని బాలయ్యకి జోడీగా సెలెక్ట్ చేశారని.. ఆమె పాత్రకు కథలో ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తోంది. ఏది ఏమైనా బాలయ్య బాబు - మీనాక్షి చౌదరి కాంబినేషన్ అంటే అదిరిపోతుంది. ఇక ఈ సినిమాలోని యాక్షన్ విజువల్స్ వండర్ ఫుల్‌గా ఉంటాయట. ముఖ్యంగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందట. కాగా ఈ సినిమాలో బాబీ బాలయ్య ఫ్యాన్స్ కోసం ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. అన్నట్టు ఈ సినిమా బాలయ్య టైపు ఫక్తు యాక్షన్ డ్రామా కాదు అని.. ఇదొక ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్‌తో సాగే ఎమోషనల్ డ్రామా అని ఇప్పటికే వార్తలు వచ్చాయి. కాగా ఈ సినిమాలో పాలిటిక్స్ నేపథ్యంలో కూడా ఓ ఫ్లాష్‌బ్యాక్ ఉంటుందట. అన్నట్టు ఈ సినిమాలో కూడా బాలయ్య డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నాడు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మిస్తున్నారు. ఏది ఏమైనా ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

శివ కార్తికేయన్ అయాలాన్ టీజర్‌కి డేట్ ఫిక్స్!

కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సైన్స్ ఫిక్షన్ చిత్రం అయాలాన్ 2024 సంక్రాంతికి విడుదల కానుంది. ఈ చిత్రానికి కె.ఎస్. రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ ఇందులో కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి సంబందించిన బిగ్ అప్డేట్‌ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సినిమాకి సంబందించిన టీజర్ రిలీజ్‌పై మేకర్స్ సరికొత్త ప్రకటన చేశారు. ఈ చిత్రం టీజర్ అక్టోబర్ 6, 2023 న రిలీజ్ కానుంది. అయితే ఇదే విషయాన్ని వెల్లడించడానికి ఒక ఆసక్తికరమైన ఫోటోను షేర్ చేశారు హీరో శివ కార్తికేయన్. అయాలాన్‌తో శివ కార్తికేయన్, ఏ.ఆర్. రెహమాన్‌లు ఫోటోలో కనిపిస్తున్నారు. 4,500 కి పైగా విఎఫ్ఎక్స్ షాట్లను కలిగి ఉన్న మొదటి పూర్తి లైవ్ యాక్షన్ చిత్రం అయాలాన్. ఈ భారీ చిత్రాన్ని మేకర్స్ ఎలా తెరకెక్కించారు అని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో శరద్ కేల్కర్, ఇషా కొప్పికర్, భాను ప్రియ, యోగి బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఓఒఖ స్టూడియోస్‌పై కోటపాడి జె రాజేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.